ట్రాప్ న్యూస్

## ఉపరాష్ట్రపతిగా మళ్ళీ వెంకయ్య?



- కలిసొస్తున్న సమీకరణాలు

02

## ఓట్ చోరీపై ఈసీ కౌంటర్

- రాహుల్ పాదయాత్ర నేపథ్యంలో ఈసీ నేడు సంచలన ప్రెస్ మీట్

02

## ఓజీలో అందంగా ప్రియాంక మోహన్



- ఫస్ట్ లుక్‌తో అప్ డేట్

02



కంది రామచంద్రారెడ్డి

వీకెండ్ అనాలసిస్

## సీఎం రేవంత్ మధ్యతరగతి మార్క్

నిస్తేజంగా ఉన్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌కి కొత్త ఊపిరి పోసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. గత కొన్నిరోజులుగా మార్కెట్ లో అపోహలు, అనుమానాలు ఎక్కువగా వ్యాప్తిలో ఉండగా, ఇపుడు సీఎం పరిశ్రమలో కొత్త జోష్ కు ప్రోత్సాహకాలు ప్రకటించారు. తాను వ్యక్తిగత మేళ్ళు చేయనని, పరిశ్రమ బాగుకు ఎలాంటి పాలసీ చేయడానికైనా సిద్ధం అని సీఎం ప్రకటించి పరిశ్రమ మన్ననలు అందుకున్నాయి. క్రెడాయ్ వేదికగా సీఎం చేసిన వ్యాఖ్యలు పరిశ్రమలో గేమ్ ఛేంజర్ అని భావిస్తున్నారు. గత కొన్నిరోజులుగా ఎక్కడిక్కడ మార్కెట్ లో డబ్బు నిలిచిపోయిన వాతావరణం కనబడుతోంది. ఇంట్లో డబ్బున్న వారు కూడా.. వేచిచూద్దాం అంటూ కొనుగోళ్ళకు భయపడుతున్న తరుణంలో సీఎం చూపిన చొరవ హైదరాబాద్ రియల్ వ్యాపారరంగానికి కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో

తెలుగు

Follow: @ANNTELUGU

17-08-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 254 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

# అధికారులు బీ అలర్ట్!

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలి
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- భారీ వర్ష సూచన నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష

**హైదరాబాద్, మహా:** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించారని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సూచించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలి అని అన్నారు.

మిగతా 2లో



## ఈనెల 19 దాకా.. వానలే.. వానలు

అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

ఉత్తర తెలంగాణలో నేడు అతిభారీ వర్షాలు

వివరాలు 2లో

# బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గం

## త్వరలో అసంఘటిత రంగ కార్మికులతో సీఎం భేటీ

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మహా :** బీసీ రిజర్వేషన్ల విషయంలో తాము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అతి త్వరలోనే రిజర్వేషన్లపై స్పష్టత వస్తుందని చెప్పారు. మార్వాడీలు మనలో ఒకరు.. వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదన్నారు. త్వరలోనే అసంఘటిత కార్మికులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో అసంఘిటిత కార్మికుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని ఆయన చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలోనే అసంఘటిత కార్మికుల సమస్యలు విన్నామని, కార్మికులందరూ కష్టపడాలని, మిమ్మల్ని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

మిగతా 2లో



## నక్సల్స్‌తో చర్చలు జరిపి మీరేం సాధించారు?

### ఆపరేషన్ కగార్ ఎందుకు ఎత్తివేయాలి

నక్సల్స్ ముక్త్ భారత్ మా ధ్యేయం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,మహా:** పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, ఆపరేషన్ కగార్‌ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నక్సలైట్లతో గతంలో చర్చలు జరిపిన కాంగ్రెస్ ఏం సాధించిందని ప్రశ్నించారు.

మిగతా 2లో







## కస్టమర్లకు షాక్ ఇచ్చిన ఎస్‌బీఐ

### హోమ్ లోన్‌పై వడ్డీ రేట్లు పెంపు

వివరాలు 7లో

## ఆదిలాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

### వాగులు ఉప్పొంగి నిలిచిన రాకపోకలు

జలదిగ్బంధంలో ఆదిలాబాద్ జీఎస్ ఎస్టేట్.. వరద ముంపులో పలు ప్రాంతాలు

కేఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముంపుప్రాంతాల్లో సాయం

**ఆదిలాబాద్, మహా:** ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చాలా ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెరువులు మత్తడి దూకుతుండగా చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. సింగరేణి పరిధిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా సంస్థ లక్షల్లో ఆదాయం కోల్పోయింది.

మిగతా 2లో



## సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే..

### జూబ్లీహిల్స్‌లో హస్తం జెండా ఎగరబోతుంది :మంత్రి పొన్నం ప్రభాకర్

- కాంగ్రెస్ గెలిస్తేనే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి సాధ్యం
- హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తాం
- నియోజకవర్గ ముఖ్య నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం



**హైదరాబాద్, మహా:** ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్, కార్పోరేషన్ చైర్మన్‌లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే అకాల మరణంతో అనివార్య కారణాల వల్ల ఉప ఎన్నిక రానుందని తెలిపారు. గతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని, జూబ్లీహిల్స్‌లో చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలన్నారు.

మిగతా 2లో









## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### కీర్తనలతో మార్మోగిన హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్

**హైదరాబాద్, మహా :** దేశవ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులకు శ్రీరాధా గోవింద, శ్రీగోదా కృష్ణ, శ్రీ లడ్డు గోపాల్ దర్శనాలు కల్పించబడ్డాయి. అలాగే ప్రతి ఒక్కరికి శ్రీ లడ్డుగోపాల్ ఊంజల సేవలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో నగరంలోని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీకృష్ణుని అనుగ్రహాన్ని పొందారు. రాజభోగారతి, మధురభజనలు, కీర్తనలతో దేవాలయం దైవనామస్మరణతో మార్మోగిపోయింది. సంప్రదాయ నృత్యాలు, సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు రోజు మొత్తం భక్తి భావాన్ని పెంపొందించాయి.



# అధికారులు బీ అలర్ట్!

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలి
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- భారీ వర్ష సూచన నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష

**హైదరాబాద్, మహా:**

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించారని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సూచించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలి అని అన్నారు.

**సిద్ధంగా ఉండండి**

పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం చెప్పారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. 'వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని' అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలి అని సీఎం ఆదేశించారు.



## ఓజీలో అందంగా ప్రియాంక మోహన్

### ఫస్ట్ లుక్‌తో అప్ డేట్

**మహా:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను శనివారం చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె 'కన్మణి' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పోస్టర్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రియాంక అందంగా మెరిసిపోతోంది.

## ఈనెల 19 దాకా.. వానలే.. వానలు

- అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షా లు
- ఉత్తర తెలంగాణలో నేడు అతిభారీ వర్షా లు

**హైదరాబాద్, మహా:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 19వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షా లతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో ఇవాళ, రేపు అతి నుంచి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది. ఆదివారం హన్మకొండ, వరంగల్, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది.

## ఆదిలాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

### వాగులు ఉప్పొంగి నిలిచిన రాకపోకలు

జలదిగ్బంధంలో ఆదిలాబాద్ జీఎస్ ఎస్టేట్.. వరద ముంపులో పలు ప్రాంతాలు

కేఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముంపుప్రాంతాల్లో సాయం



(మొదటిపేజీ తరువాయి)

మరో రెండు రోజులు భారీ వర్షాలున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కుండపోత వర్షాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జనజీవనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మంచిర్యాల జిల్లాలోని వాగులు వంకలు ఉప్పొంగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. హాజీపూర్ మండలం ముల్కలలో ప్రధాన రహదారిపై భారీ చెట్టు విరిగిపడి వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**పరవళ్లు తొక్కుతోన్న చెరువు :**

ఆదిలాబాద్ జీఎస్ ఎస్టేట్ జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. కాలనీలోని పలు ఇళ్లను వరద నీరు చుట్టుముట్టింది. ఎగువన ఉన్న చెరువు వరదంతా కాలనీలోకి చేరింది. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతోందని స్థానికులు వాపోతున్నారు. ఆదిలాబాద్ మండలం యాపల్‌గూడ చెరువుకు గండిపడింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో యాపల్‌గూడ చెరువు పరవళ్లు తొక్కుతోంది.

**ముంపుప్రాంతంలో ఆహారపొట్లాల పంపిణీ**

ఓవైపు చీకటి.. చుట్టుముట్టిన వరద పరిస్థితుల్లో కంది శ్రీనివాసరెడ్డి ఫౌండేషన్ సభ్యులు రాత్రికిరాత్రి ఆహార పొట్లాలు పంపిణీచేసి, పలు వరద బాధిత ప్రాంతాల్లో ఆకలితీర్చే ప్రయత్నం చేశారు. ఆపద సమయంలో తమకు అండగా ఉంటున్న కంది శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగా పలువురు ధన్యవాదాలు తెలిపారు.

**అప్రమత్తం చేసిన నిర్మల్ కలెక్టర్**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో జడివాన కురుస్తోంది. భైంసా గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. అధికారులు మూడు గేట్లు ఎత్తి 15 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గడ్డెన్న ప్రాజెక్టును భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ బృందంతో కలిసి పరిశీలించారు. తానూర్ మండలం ఝరి బి గ్రామంలో లెవల్ వంతెనను భైంసా ఎఎస్పీ అవినాష్‌కుమార్ పరిశీలించారు. స్వర్ణ ప్రాజెకులోకి వరద ఉధృతి పెరగగా ఐదు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జలాశాన్ని సందర్శించి అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల స్వర్ణకు ఇన్‌ఫ్లో పెరిగిందన్న కలెక్టర్ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### కీర్తనలతో మార్మోగిన హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్



(మొదటిపేజీ తరువాయి)

దొన్న ప్రసాదం పంపిణీచేశారు. విశిష్ట అభిషేకాలు నిర్వహించారు. వాటిలో ప్రధానమైన "విశేష 108 కలశ మహాభిషేకం" సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైంది. పంచామృతం, పంచగవ్య, పండ్ల రసాలు, అరుదైన ఔషధ పౌడర్లు, నవరత్నాలు, ప్రత్యేక పుష్పాలు, ఔషధ ద్రవ్యాలతో పాటు భక్తులు సేకరించిన భారతదేశంలోని ఏడు పవిత్ర నదుల జలాలతో స్వామివారికి అభిషేకం చేశారు. తర్వాత హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు, శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ "భగవాన్ శ్రీకృష్ణ అవతార మహిమ"పై చేసిన ఆధ్యాత్మిక ప్రసంగం భక్తులను ఆకట్టుకుంది. గీత, భాగవతం శ్లోకాలతో శ్రీకృష్ణ అవతార లక్ష్యం సజ్జనుల పరిరక్షణ, దుష్ట సంహారం, ధర్మస్థాపన తదితర అంశాల గురించి వివరించారు. గీత బోధనలను నిత్యజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ కార్యక్రమాలను ప్రతిబింబించే థీమాటిక్ ప్రదర్శనలు — హరేకృష్ణ చాలెంజ్, కృష్ణ కిడ్స్, జప క్లబ్, ఐక్య విద్య, ఫోక్ యూత్ బోధనలు, తీర్థయాత్ర, హరేకృష్ణ వాణి మొదలైనవి ఏర్పాటు చేయబడ్డాయి.

**హరేకృష్ణ హెరిటేజ్ టవర్, హరేకృష్ణ కల్చరల్ సెంటర్‌లో ఉత్సవాలు :**

బంజారాహిల్స్‌లోని ప్రధాన ఉత్సవాలతో పాటు, నార్సింగి కోకాపేట్‌లో నిర్మాణంలో ఉన్న హరే కృష్ణ హెరిటేజ్ టవర్‌లోనూ శ్రీ రాధాకృష్ణ దర్శనం, శ్రీ లడ్డు గోపాల్ ఊంజల సేవ భక్తులకు కల్పించారు. మరోవైపు బేసిల్ ఉడ్స్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. మహాభిషేకం, మహా మంగళారతి, ఊంజల సేవలు నిర్వహించబడ్డాయి. ఇదే విధంగా సంగారెడ్డి , కందిలోని హరేకృష్ణ కల్చరల్ సెంటర్‌లో కూడా ఉత్సవాలు నిర్వహించబడ్డాయి.

**నేడు నందోత్సవం**

ఆగస్టు 17 తేదీన, ఆదివారం నందోత్సవం సందర్భంగా ప్రత్యేక నైవేద్యాలు, హరినామ సంకీర్తన, ఊంజల సేవలు జరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా హరేకృష్ణ ఉద్యమ స్థాపకాచార్యులు, విశ్వగురు శ్రీల ప్రభుపాదుల 129వ వ్యాసపూజ సాయంత్రం వైభవంగా జరుగుతుంది. గురుపూజ, భక్తుల హారతులు, ప్రత్యేక నైవేద్య సమర్పణ, ప్రసాద పంపిణీతో ఉత్సవం ముగుస్తుంది. భక్తుల సౌకర్యార్థం కోసం విస్తృత ఏర్పాట్లు, ప్రసాద పంపణీ ఏర్పాట్లు చేయబడ్డాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ఓట్ చోరీపై ఈసీ కౌంటర్

### రాహుల్ పాదయాత్ర నేపథ్యంలో ఈసీ నేడు సంచలన ప్రెస్ మీట్

**ఢిల్లీ, మహా:** కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకోగా, ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించనుంది. నేషనల్ మీడియా సెంటర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడిచింది. బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తర్వాత ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఈసీ మొత్తం 28,370 వాదనలు, అభ్యంతరాలను రాగా, అందులో 857 పరిష్కరించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదుగా జరుగుతుంది. ఆదివారం



నిర్వహించనున్న ప్రెస్ కాన్ఫరెన్స్ వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ, గత కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు భావిస్తున్నారు. ప్రతిపక్షాలు 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని తెలిపింది.

## ఉపరాష్ట్రపతిగా మళ్ళీ వెంకయ్య?

### కలిసొస్తున్న సమీకరణాలు

**మహా:** ఉపరాష్ట్రపతిగా మరోసారి వెంకయ్యనాయుడు ఎంపికయ్యే అవకాశాలు మెరుగయ్యాయి. ఆర్ఎస్ఎస్ మద్దతు, తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ భారతదేశంలోని రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అనూహ్యంగా వెంకయ్య రేసులో ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కూడా వెంకయ్య ఎంపిక కోసం ప్రధాని మోదీతో మాట్లాడినట్లు టాక్ వినబడుతోంది. ఎన్డీఏ తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఖరారు చేసేందుకు ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఢిల్లీ లోని బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు భేటీ కానుంది. ఈ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ చీఫ్ జగత్ ప్రకాశ్ నడ్డా పాల్గొని అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. అదేవిధంగా బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిపై కూడా చర్చించి ఓ నిర్ణయం తీసుకునే



అవకాశం ఉంది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తో పాటు ఆర్ఎస్ఎస్ వాది శేషాద్రి చారి పేర్లు పరిశీలనలో ఉన్నట్లుగా సమాచారం. వెంకయ్య ఇటీవల ఢిల్లీ పెద్దలతో కలిసి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచినట్లు తెలుస్తోంది. మరోసారి వెంకయ్య ఎంపికైతే చరిత్రలో నిలిచిపోతారు.

## సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే..

### జూబ్లీహిల్స్‌లో హస్తం జెండా ఎగరబోతుంది :మంత్రి పొన్నం ప్రభాకర్

- కాంగ్రెస్ గెలిస్తేనే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి సాధ్యం
- హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తాం
- నియోజకవర్గ ముఖ్య నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని, అధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

**ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు..**

సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే ఉన్నాయని, ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని గుర్తు చేశారు. ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్‌కే రేషన్ కార్డులు పరిమితం కాలేదని, రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఆర్టీసీలో మహిళ



లకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నామని, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గం

### త్వరలో అసంఘటిత రంగ కార్మికులతో సీఎం భేటీ

### పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

(మొదటిపేజీ తరువాయి)

మీ శ్రేయస్సు కోసం పార్టీ పరంగా సీఎంతో చర్చిస్తామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశంలోని అన్నీ రకాల ప్రజలను , కార్మికులను ఆదుకోవాలని రాహుల్ గాంధీ బలమైన ఆలోచనతో ఆకాంక్షిస్తున్నారన్నారు. అసంఘటిత కార్మికులు అత్యంత శ్రమ పడుతారని, కానీ సరియైన గుర్తింపు ఉండదని, వీరికి శ్రమ ఎక్కువ ఆదాయం తక్కువ అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అణగారిన వెనుకబడిన కార్మికులు ఎవరైనా ఉన్నారంటే అది అసంఘటిత కార్మికులు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేకేసీ నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజ్, కాంగ్రెస్ ముఖ్య నేతలు జెట్టి కుసుమ కుమార్, కేకేసి నేషనల్ వైస్ చైర్మన్ షేక్ ఇబ్రహీం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.




## అందరూ అప్రమత్తంగా ఉండండి

### కంది శ్రీనివాసరెడ్డి పిలుపు

**ఆదిలాబాద్, మహా:**

భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఇళ్ళ నుండి బయటకు రావొద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ముమ్మరంగా సహాయక చర్యలలో పాల్గొనాలన్నారు. కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వరద బాధితులకు అత్యవసర సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, కంది శ్రీనివాసరెడ్డి ఫౌండేషన్ తరుపున లోతట్టు ప్రాంతాల్లో ఆహారం వండుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి అందజేయాలని ఆదేశించామన్నారు. ఆదిలాబాద్ ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకునేందుకు కంది శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్దంగా ఉంటారని, పరిస్థితిని ఎప్పటికపుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తారని అన్నారు.



# నక్సల్స్‌తో చర్చలు జరిపి మీరేం సాధించారు?

(మొదటిపేజీ తరువాయి)

## ఆపరేషన్ కగార్ ఎందుకు ఎత్తివేయాలి

### నక్సల్స్ ముక్త్ భారత్ మా ధ్యేయం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



అధికారంలో ఉన్నంత కాలం నక్సలైట్ల నిషేధం విధించిన కేసీఆర్ అధికారం పోగానే చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. నక్సలైట్ల సమస్య సామాజిక కోణంగా చూడాలని మాట్లాడుతున్న పౌర హక్కులు, మానవ హక్కుల సంఘం నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నక్సలైట్ల చేతిలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోయినప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నక్సల్స్ దురాగతాలవల్ల దాదాపు 50 వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారని వాపోయారు. ఆపరేషన్ కగార్ ను ఆపే ప్రసక్తే లేదని, నక్సలైట్లను ఏరిపారేసే కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించి 'నక్సల్ ముక్త్ భారత్' గా మార్చి తీరుతామని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి రాకుండా ఏబీవీపీలో ఫుల్ టైమర్ గా ఉంటూ సేవలందించాలని గతంలో భావించానని, విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న తనపై అనేక కేసులుండటంతోనే రాజకీయాల్లోకి వచ్చి పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. కరీంనగర్ లో శనివారం సాయంత్రం ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'నక్సల్స్ నరమేధంమేధోమథనం' చర్చలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాదాసి బాబూరావు, విభాగ్ ఇంఛార్జ్ అన్నల్ దాస్ మురళి, సంయుక్త కార్యదర్శి ముత్యాల రాకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించిన బండి సంజయ్ అనంతరం ప్రసంగిస్తు 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతామని ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్ షా ప్రకటించి ''ఆపరేషన్ కగార్'' పేరుతో ఆ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారన్నారు. నక్సలిజం సామాజిక సమస్య. పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, నక్సల్స్ తో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నరని, ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, చర్చలే పరిష్కారమని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చెబుతున్నరన్నారు. యూపీఏ హయాంలో 200 జిల్లాలకు విస్తరించిన నక్సలిజం.. మోదీ హయాంలో 12 జిల్లాలకే పరిమితమైందన్నారు. రాబోయే మార్చి నాటికి ఆయా జిల్లాల్లోనూ నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించి తీరుతామని చెప్పారు. నక్సలిజం ఆవిర్భించినప్పటి నుండి నేటి వరకు దాదాపు 50 వేల మందిని నక్సల్స్ పొట్టన పెట్టుకున్నారని, దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారని తెలిపారు. భారీ ఎత్తున మౌలిక వసతుల విధ్వంసం జరిగిందని, ఆర్థిక కార్యకలాపాలకు అనేక అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. నక్సలిజం నరమేథంతో ప్రజాస్వామ్య విలువలపట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందన్నారు. విద్య, ఆరోగ్యం, టెలికం, రవాణా రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వివరించారు. పేద ప్రజల కోసం పోరాడుతున్నామని తుపాకీ పట్టిన నక్సలైట్లవల్ల ఆ పేదలకే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందకుండా చేశారని మండి పడ్డారు. పంద్రాగస్టునాడు జాతీయ పతాకాన్ని కూడా ఎగరనీయని నక్సలైట్లు ఈ దేశ భక్తులు? దీనిని దృష్టిలో ఉంచుకునే నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు కంకణం కట్టుకుందన్నారు. 2015లో మూడు దశల వ్యూహం (భద్రత, అభివృద్ధి, హక్కులు, భాగస్వామ్యం పేరుతో నేషనల్ పాలసీ అండ్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. వీటితోపాటు ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందని, రాష్ట్రాలకు భద్రతావ్యయానికి అవసరమైన నిధులిస్తోందని పేర్కొన్నారు. మౌలిక వసతులను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తోందని, భద్రతా బలగాలు, ప్రజల మధ్య పరస్పరం నమ్మకం పెంపొందిస్తోందని వివరించారు. చత్తీస్ ఘడ్ లో నక్సలైట్లు 'జనతన సర్కార్' పేరుతో తుపాకులు పట్టి అమాయక ప్రజలను కాల్చి చంపారని, చదువుకుంటామంటే స్కూల్స్ కూడా ఓపెన్ చేయనీయలేదని అన్నారు. ప్రశ్నిస్తే కాల్చేసి చంపేశారు. పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పిన నక్సలైట్లు అక్కడ సాధించిన అభివృద్ధి ఏమిటి? నక్సలైట్ల మూలంగానే దేశంలో చత్తీష్ ఘడ్ అత్యంత పేదరికంతో బాధపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నా గెలుపే ప్రత్యర్థులకు దు:ఖం

## నేను సంతకం పెట్టడం వాళ్ల గుండెలపై గీత పెట్టినట్లే

- కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా.. ఎవరినీ శత్రువుగా చూడను
- నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరు
- అలా చెప్పుకున్నోళ్లకు టీవీ ఛానెళ్లు, పేపర్లు, రూ. వేల కోట్ల ఆస్తులెక్కడివి?
- సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా
- వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదవిని వాడ.. అనునిత్యం పేదల కోసమే పనిచేస్తా
- హసిత బాష్పాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మహా:** ప్రపంచంలోనే ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే తన జీవిత ఆశయమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్య పరిష్కరించడానికి తనకు ఒక అవకాశం వచ్చిందంటే శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉన్నాయని భావిస్తానని చెప్పారు. శనివారం టీజీ జెన్కో ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాక్కులమ్మ ప్రచురణ నుంచి వెలువడిన హసిత బాష్పాలు (కావ్యరూపం) పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించి, రచయిత శ్రీరామ్, అందెశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక సాధారణ వ్యవసాయ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయకుండా, ఎవరో నచ్చలేదని వారిపై ఈ అధికారాన్ని వినియోగిస్తే అంతకన్నా మూర్ఖత్వం ఉండదని, తాను ఎవరినీ శత్రువుగా చూడనని స్పష్టం చేశారు. కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తానని, 2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా, 2007లో ఎమ్మెల్సీగా, 2009 ఎమ్మెల్యేగా, 2014 లో ఎంపీగా, 2023 సీఎంగా.. తెలంగాణ ప్రజలు పెద్ద బాధ్యతను నా భుజాలపై పెట్టారని గుర్తు చేశారు. ఏ హోదా నిర్వహించకుండానే ఏ మంత్రి పదవి చేపట్టకుండానే ఈ పదవిలోకి వచ్చానంటే భగవంతుడు ఏదో బాధ్యత తనపై పెట్టాడని బలంగా నమ్ముతానన్నారు.

**పేదవాడు ఆత్మ గౌరవంతో బతకాలి..**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పేదవాడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతకగలగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సొంతింటి కల నిజమైనప్పుడే పేదవాడు ఆత్మగౌరవడంతో నిలబడగలుగుతాడని, అందుకోసమే తొలి విడతగా 4 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లను చేపట్టామని వెల్లడించారు. సన్నబియ్యంతో అన్నం తింటున్నారంటే అది వారికి ఆత్మగౌరవమని, ఈరోజు రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక, మాకంటూ ఒక గుర్తింపు లేదని బాధ పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందిస్తోందని తెలిపారు.

**నా లక్ష్యం అదే..**

'నేనేమీ మీకన్నా గొప్పవాడిని కాదు. మీలో ఒకడిని. కవులు గూడ అంజన్న, దాశరధి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణ రావు, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న లాంటి ఎందరో మహానుభావులు ప్రజలను చైతన్య వంతులను చేయడంలో, తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తిని నింపడంలో ఎంతగానో కృషి చేశారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరు. చాలా మంది ఉద్యమకారులు సర్వం కోల్పోయారు. ఆస్తులు, అంతస్తులు సర్వస్వం కోల్పోయారు. ఉద్యమకారులనే గొప్ప పదాన్ని మాకు మేము ఆపాదించుకోవడం సరికాదు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఏమీ ఆశించకుండా ప్రజలకు ప్రేరణ ఇవ్వాలన్న ఒక సంకల్పంతో వారు నడిచారు. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే నా లక్ష్యం. అందుకోసం నిరంతరం కృషి చేస్తా' అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పుస్తకావిష్కరణ మహోత్సవంలో ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, శ్రీరామ్ సర్, ప్రజా కవి అందెశ్రీ, డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, రామకృష్ణానందతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# ఓటు చౌర్యంపై రాహుల్ సమర శంఖం

## నేటి నుంచే బీహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర

- 16 రోజుల్లో 1300 కిలో మీటర్లు కవర్ చేసేలా రూట్ మ్యాప్
- ఇండియా కూటమి నేతలతో కలిసి రాష్ట్రమంతా పర్యటన
- దేశవ్యాప్తంగా పారదర్శక ఓటర్ల జాబితాయే లక్ష్యంగా అడుగులు
- సెప్టెంబర్ 1న పాట్నాలో జరిగే మహాసభతో యాత్ర ముగింపు
- ఓట్ల చోరీపై 'లాపతా ఓటు' టైటిల్‌తో వీడియో విడుదల చేసిన రాహుల్



**హైదరాబాద్, మహా:** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మరో సంచలన యాత్రకు రెడీ అయ్యారు. ఇప్పటికే భారత్ జోడో పేరుతో రెండు యాత్రలు చేసి దేశం చుట్టి వచ్చారు. ఇక నేటి నుంచి 16 రోజుల పాటు బీహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర చేయనున్నారు. 16 రోజుల్లో 25 జిల్లాల్లో 1300 కిలోమీటర్లు యాత్ర రూట్ మ్యాప్‌ను పార్టీ నేతలు శనివారం విడుదల చేశారు. ఓటర్ అధికార్ యాత్రలో బీహార్‌లోని ఆర్జేడీ కీలక నేత తేజస్వీ యాదవ్‌తో పాటు ఇండియా కూటమి నేతలు పాల్గొంటారు. రాహుల్ గాంధీ బీహార్‌లోని ససారం నుంచి (నేడు) ఆగస్టు 17 న ఓటర్ అధికార్ యాత్ర మొదలు పెట్టనుండగా.. ఈ యాత్రలో 1300 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయనున్నారు. రాహుల్ యాత్ర సెప్టెంబర్ 1న పాట్నాలో జరిగే మహాసభతో ముగియనుంది. అలాగే సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో..**

బీహార్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) పేరుతో, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలు, కూలీలు వంటి లక్షలాది మంది ఓటర్లను బీజేపీ కుట్ర పన్నుతూ జాబితా నుంచి తొలగిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఓటు హక్కును హరిస్తే రేపు ఉచిత ఆహారం, ఇళ్లు వంటి ప్రభుత్వ పథకాల లబ్ధులను కూడా నిరాకరిస్తారని కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఈ కుట్రను బీహార్ ప్రజలకు అర్థం చేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేపడుతున్నారని కాంగ్రెస్ చెబుతోంది. గతంలో ఆయన చేసిన ప్రతి యాత్ర ప్రజాస్వామ్యంలో కొత్త పేజీలను ఆవిష్కరించిదని కాంగ్రెస్ చెప్తోంది.

**ఓట్ల చోరీపై 'లాపతా ఓటు' టైటిల్‌తో వీడియో..**

ఇక ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్' స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. 'రహస్యంగా, దొంగతనంగా... ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారు' అని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు.

# శిబుసోరెన్‌కు నివాళులర్పించిన సీఎం రేవంత్

## జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శ్రద్ధాంజలి కార్యక్రమానికి హాజరు



**జార్ఖండ్, మహా:** దేశం గర్వించదగిన గిరిజన నేత, దిషోం గురు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శిబుసోరెన్ స్వంత గ్రామం జార్ఖండ్ రామ్‌గఢ్ జిల్లాలోని నమ్రాలో సంప్రదాయ గిరిజన ఆచారాలతో నిర్వహించిన దిషోం గురు శ్రద్ధాంజలి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబుసోరెన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. శిబుసోరెన్ గారు జార్ఖండ్ కు మాత్రమే కాకుండా దేశంలోని గిరిజన, అణగారిన వర్గాల పక్షాన బలమైన స్వరం వినిపించారని, వారి జీవితం ఆ వర్గాల కోసం అంకితం చేశారని కొనియాడారు. గిరిజన సమాజ ప్రయోజనాల కోసం శిబుసోరెన్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.






# సీఎం రేవంత్ మధ్యతరగతి మార్క్

**నిస్తేజంగా ఉన్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌కి కొత్త ఊపిరి పోసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. గత కొన్నిరోజులుగా మార్కెట్ లో అపోహలు, అనుమానాలు ఎక్కువగా వ్యాప్తిలో ఉండగా, ఇపుడు సీఎం పరిశ్రమలో కొత్త జోష్ కు ప్రోత్సాహకాలు ప్రకటించారు. తాను వ్యక్తిగత మేళ్ళు చేయనని, పరిశ్రమ బాగుకు ఎలాంటి పాలసీ చేయడానికైనా సిద్ధం అని సీఎం ప్రకటించి పరిశ్రమ మన్ననలు అందుకున్నాయి. క్రెడాయ్ వేదికగా సీఎం చేసిన వ్యాఖ్యలు పరిశ్రమలో గేమ్ ఛేంజర్ అని భావిస్తున్నారు. గత కొన్నిరోజులుగా ఎక్కడిక్కడ మార్కెట్ లో డబ్బు నిలిచిపోయిన వాతావరణం కనబడుతోంది. ఇంట్లో డబ్బున్న వారు కూడా.. వేచిచూద్దాం అంటూ కొనుగోళ్ళకు భయపడుతున్న తరుణంలో సీఎం చూపిన చొరవ హైదరాబాద్ రియల్ వ్యాపారరంగానికి కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.**

*- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్*




WEEKEND ANALYSIS
వీకెండ్ అనాలసిస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను తాను మిడిల్ క్లాస్ సీఎంగా ప్రకటించుకున్నారు. మధ్య తరగతి ఆకాంక్షల్ని ప్రతిబింబించేలా సీఎం రేవంత్ వ్యూహాలు ఉంటాయని ఆయన తేల్చిచెప్పారు. తన పాలనపై, వ్యూహంపై ఉన్న అనుమానాలు, అపోహలు తొలగించేందుకు ప్రణాళికలు చెప్పేందుకు క్రెడాయ్ ను వేదికగా చేసుకున్నారు. నెలల తరబడి నిస్తేజంగా ఉన్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను మళ్లీ కదిలించేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారన్న సంకేతాలు ఇస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొన్న సవాళ్లు కోవిడ్ తర్వాత ఆర్థిక మందగమనం, గృహ రుణాలపై పెరిగిన వడ్డీ రేట్లు, పెట్టుబడిదారుల వెనుకంజ ఇవన్నీ రియల్ రంగాన్ని చప్పగా మార్చాయి. ఈ పరిస్థితుల్లో క్రెడాయ్ వేదికగా సీఎం చేసిన వ్యాఖ్యలు మాత్రం మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌కు గ్లోబల్ ఇమేజ్ తీసుకొచ్చేలా.. పెట్టుబడులను ఆకర్షించేలా.. తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పడం పరిశ్రమలో ఒక పాజిటివ్ సిగ్నల్. రియల్ సెంటిమెంట్‌ను తట్టిలేపడమే కాదు.. కొత్త ప్రాజెక్టులకు వేగం వచ్చే అవకాశం ఉందన్న చర్చ మొదలైంది ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావడం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. అభివృద్ధి అజెండాతో ముందుకు వెళ్ళే నాయకుడిగా చంద్రబాబుకు పేరుంది. అందుకే రియల్ ఎస్టేట్ సహా పరిశ్రమల్లో పాజిటివ్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పరిశ్రమలో కన్ఫ్యూజన్ సృష్టిస్తోంది. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇది గుర్తించి రిపేర్ వర్క్ మొదలుపెట్టినట్లు స్పష్టంగా కనబడుతోంది.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను తాను "మధ్యతరగతి ఆలోచనలు కలిగిన ముఖ్యమంత్రి"గా పేర్కొంటూ, రాష్ట్ర అభివృద్ధికి పారదర్శక విధానాలతో ముందుకు సాగుతున్నారు. హైదరాబాద్‌లోని క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఆయన చేసిన ప్రసంగం రాజకీయ, ఆర్థిక, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో ఆయన హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ నగరాలతో పోటీపడేలా అభివృద్ధి చేసే లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. అలాగే, రియల్ ఎస్టేట్ రంగంలో నిస్తేజాన్ని తొలగించి, పెట్టుబడులను ఆకర్షించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తనను మధ్యతరగతి నేపథ్యం నుంచి వచ్చిన నాయకుడిగా చెప్పుకోవడం రాజకీయంగా కీలకమైన వ్యూహం. "సొమ్ము కొల్లగొట్టి విదేశాలకు తరలించే ఆలోచన తనకు లేదు" అని పేర్కొనడం ద్వారా, గత ప్రభుత్వాలపై పరోక్షంగా విమర్శలు చేస్తూ, తన పాలనలో పారదర్శకత మరియు ప్రజల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తామని సందేశం ఇచ్చారు. మరోవైపు "మీరు ఎవరి మాటలో నమ్మి మీ వ్యాపారాన్ని పాడు చేసుకుంటే అందరికీ నష్టం" అని హెచ్చరించడం ద్వారా, ప్రతిపక్ష పార్టీలు సృష్టించే అపోహలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రతిపక్ష పార్టీల ప్రచారం వల్ల పెట్టుబడులు కట్టడి అవుతున్నాయని, దీనివల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతుందన్న ఆవేదన మాటల్లో వ్యక్తమైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ అభివృద్ధిలో చేసిన కృషిని ప్రశంసించడం రాజకీయంగా సానుకూల సందేశాన్ని ఇవ్వడమే కాక, రెండు రాష్ట్రాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించే సంకేతంగా కనబడుతోంది.



రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు బహుముఖ వ్యూహాలను రూపొందించారు. ఇందులో అనేక కీలక ప్రాజెక్టుల ప్రణాళికలు, అంచనాలన్నీ తుదిదశలో ఉన్నాయి.

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి: మూసీ నదిని పునరుజ్జీవనం చేసి, హైదరాబాద్‌ను పర్యాటక ఆకర్షణగా మార్చే ప్రణాళిక. ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్రం నుంచి నిధులు సమకూర్చేందుకు ఆయన ఢిల్లీలో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారు.

ఫ్యూచర్ సిటీ: ముచ్చర్ల ప్రాంతంలో 4050 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నగర నిర్మాణం. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యోలతో పోటీపడేలా చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మెట్రో విస్తరణ:

షామీర్‌పేట్, మేడ్చల్ వరకు మెట్రో రైలు విస్తరణకు కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం మెట్రో విస్తరణను విస్మరించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని ఆయన విమర్శించారు.

రీజినల్ రింగ్ రోడ్ :

360 కి.మీ. పొడవైన ఈ రోడ్డు తెలంగాణకు "మణిహారం"గా ఉంటుందని ఆయన అభివర్ణించారు. దీనికి అనుబంధంగా 11 కొత్త రేడియల్ రోడ్లు, రింగ్ రైల్వే లైన్ నిర్మాణం కూడా ప్రణాళికలో ఉన్నాయి.

బిల్డ్ నౌ పథకం:

రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యలను 90% పరిష్కరించిన ఈ పథకం, పెట్టుబడులను సులభతరం చేసిందని క్రెడాయ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

తొలినాళ్లలో హైడ్రా కూల్చివేతల వల్ల బిల్డర్లలో భయాందోళనలు నెలకొన్నాయి. అయితే, 60 రోజుల్లోనే రేవంత్ రెడ్డి ఈ అనుమానాలను తొలగించి, పరిశ్రమకు నమ్మకం కల్పించారని క్రెడాయ్ సభ్యులు ప్రశంసించారు. గత 18 నెలల్లో 2 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్, కమర్షియల్ స్పేస్ లీజింగ్ ద్వారా 2 లక్షల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని, ఇది హైదరాబాద్ ఆర్థిక వృద్ధికి సూచికగా నిలిచింది.

రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహం బీఆర్ఎస్, బీజేపీలను ఎదుర్కొనేందుకు రూపొందించబడింది. బీఆర్ఎస్ ప్రచారం వల్ల రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఒత్తిడి పెంచేందుకు తరచూ ప్రయత్నిస్తున్నారు.

డిసెంబరు 9న ఆవిష్కరించబోయే తెలంగాణ మాస్టర్ ప్లాన్, రాష్ట్రాన్ని కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ జోన్లుగా విభజించి, సమగ్ర అభివృద్ధికి రూపొందిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్లాన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, సామాజిక, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పర్యాటకం, క్రీడలు, గ్రీన్ ఎనర్జీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో కొత్త విధానాలను అమలు చేస్తున్నారు. సీఎం రేవంత్ విజన్ కు క్రెడాయ్ నుండి మద్దతు లభిస్తోంది. తొలుత తాము అపోహపడ్డామని.. సీఎం రేవంత్ విజన్ చూశాక భవిష్యత్ పై నమ్మకం కలిగిందని చెబుతున్నారు. గత ఏడాది హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు విక్రయించబడ్డాయి. 20 ఏళ్లలో 100 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్‌ఏ కార్యాలయ భవనాలు నిర్మించబడ్డాయి. ఇది బెంగళూరు, ముంబయిలతో పోలిస్తే వేగవంతమైన పురోగతిగా నిలిచింది. రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా మార్చేందుకు చేపడుతున్న చర్యలు, రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకాన్ని పెంచే ప్రయత్నాలు, రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలతో కూడిన వ్యూహం ఆయన దీర్ఘకాలిక లక్ష్యాలను సూచిస్తున్నాయి. క్రెడాయ్ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు, రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధిని, పారదర్శకతను నొక్కిచెప్పాయి. తెలంగాణ మాస్టర్ ప్లాన్, మూసీ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు విజయవంతమైతే, హైదరాబాద్ ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత పురోగతి సాధించే అవకాశం ఉంది.




## వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి

భారత మాతను గొప్పగా కీర్తించే అమోఘమైన గేయం 'వందేమాతరం'. ఇది మన దేశ జాతీయ గేయం. దీన్ని 1875లో నవంబరు 7న బంకిమ్ చంద్ర ఛట్టోపాధ్యాయ్ కూర్చారు. ఆయన రచించిన బెంగాలీ నవల 'ఆనంద్ మఠ్'లో ఈ గేయాన్ని పొందుపరిచారు. వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం ఈ ఏడాది నవంబరు 7న జరగబోతోంది. ఈ వేడుకను అధికారికంగా నిర్వహించేందుకు మహారాష్ట్రలో పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత మాతను, దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని కీర్తిస్తూ వందేమాతర గేయాన్ని 1875 సంవత్సరం నవంబరు 7న బంకిమ్ చంద్ర ఛట్టోపాధ్యాయ్ కూర్చారు. అయితే 'ఆనంద్ మఠ్' నవల 1882లో ప్రచురితమైంది. 'వందేమాతరం' అంటే 'మాతృభూమికి నమస్కారం' అని అర్థం. 'ఆనంద్ మఠ్' రచన ద్వారా ఆధునిక భారతీయ నవలా సాహిత్యానికి బంకిమ్ చంద్ర ఛట్టోపాధ్యాయ్ బలమైన పునాదులు వేశారు. సామాజిక, కుటుంబ, చారిత్రక అంశాలపైనా ఆయన పలు నవలలు రాశారు. అయితే 'ఆనంద్ మఠ్'లోని వందేమాతర గేయమే బంకిమ్ చంద్ర ఛట్టోపాధ్యాయ్‌కు విశేషమైన ఖ్యాతిని ఆర్జించి పెట్టింది. 1905లో జరిగిన బంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమానికి కూడా వందేమాతర గేయమే స్ఫూర్తినిచ్చింది. నాడు జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లోనూ వందేమాతర గేయాన్ని ఆలపించారు. అది భారతీయులందరి మదిలో దేశభక్తి భావాన్ని రగిల్చింది.

# రష్యా అలస్కాను అమెరికాకే ఎందుకు అమ్మేసింది?

అమెరికాలోని 'అలస్కా' ఇపుడు ప్రపంచంలోనే హాట్ టాపిక్. ఉక్రెయిన్ అంశంపై చర్చించేందుకు ట్రంప్ పుతిన్ తాజాగా భేటీ అయింది ఇక్కడే. అలస్కా రాష్ట్రం ఉత్తర సరిహద్దుల్లో యాంకరేజ్ నగరం ఉంది. ఇందులో 64వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న 'ఎల్మెన్ డార్ఫ్ రిచర్డ్సన్' అమెరికా సైనిక స్థావరం వేదికగా ఇరువురు దేశాధినేతలు సమావేశమయ్యారు. ఇక్కడికి రష్యా ప్రభుత్వాధినేత రావడం ఇదే తొలిసారి. అలస్కా నుంచి రష్యా బార్డర్ కేవలం 90 కి.మీ దూరంలో ఉంటుంది. ఇంకో ప్రధాన విషయం ఏమిటంటే ఒకప్పుడు అలస్కా రష్యా భూభాగమే. ఇంతకీ అది అమెరికా చేతికి ఎలా చిక్కింది ? అలస్కాను రష్యా ఎందుకు వదులుకుంది ? దీని వెనుక ఎంతో ఆసక్తికర కథనం ప్రచారంలో ఉంది.




**మంచురాశుల అలస్కా**

రష్యా చక్రవర్తి పీటర్ ది గ్రేట్‌కు అలస్కా ప్రాంతంపై ఆసక్తి కలుగుతుంది. దీంతో 1725లో డెన్మార్క్ జాతీయుడైన విటస్ బేరింగ్ అనే నావికుడిని అలస్కా ప్రాంతానికి పంపుతారు. ఉత్తర అమెరికా, ఆసియా ఖండాలను కలిపే ఒక చిన్నపాటి సముద్ర మార్గాన్ని ఆయన కనుగొన్నారు. దానికి కాలక్రమంలో 'బేరింగ్ జలసంధి' అనే పేరొచ్చింది. ఆ నిర్దిష్ట సముద్ర జలాల ఏరియాను 'బేరింగ్ సముద్రం' అని పిలుస్తుంటారు. దీనికి అదనంగా అలస్కా సరిహద్దుల్లోని సముద్ర తీర ప్రాంతాల మ్యాపింగ్‌ను తయారు చేసి పీటర్ ది గ్రేట్‌కు విటస్ బేరింగ్ సమర్పించారు. ఆ సమయానికి అలస్కాలో మంచురాశులే తప్ప, పెద్దగా జనాభా లేదు. ట్లింగిట్ అనే ఆదివాసీ తెగ అక్కడ నివసించేది. విటస్ బేరింగ్ అధ్యయన నివేదికను పరిశీలించిన రష్యా చక్రవర్తి పాల్ 1 1799లో ఒక ముఖ్యమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. అలస్కా ప్రాంతంపై పట్టు సాధించేందుకు 'రష్యన్ అమెరికన్ కంపెనీ'ని ఏర్పాటు చేశారు. ఇందులో అమెరికా, రష్యా దేశాలకు చెందిన వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములుగా ఉండేవారు. 'రష్యన్ అమెరికన్ కంపెనీ' ఆధ్వర్యంలో అలస్కాలోని సిత్కా ద్వీపాన్ని ఆక్రమించి, అక్కడ స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈక్రమంలో 1804లో అలస్కా మూల నివాసులైన ట్లింగిట్ ఆదివాసీ తెగ ప్రజల నుంచి రష్యా సైన్యానికి ప్రతిఘటన ఎదురైంది. అయితే వారిని రష్యా సైన్యం చాలా దారుణంగా అణచివేసింది. తర్వాత అలస్కాలో రష్యా వలస రాజధానిగా సిత్కా ద్వీపం మారింది. అప్పట్లో రష్యా దేశ రాజధానిగా సెయింట్ పీటర్స్‌బర్గ్ ఉండేది. అక్కడి నుంచి అలస్కా చాలా దూరంలో ఉంటుంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ నుంచి అలస్కాలోని తమ సైనిక స్థావరాలకు సామగ్రిని సప్లై చేయాలన్నా ఇబ్బందికరంగా ఉండేది. అలస్కాలోని ప్రతికూల వాతావరణం రష్యా సైన్యానికి అసౌకర్యంగా పరిణమించేది. అదే సమయానికి అమెరికా నుంచి కూడా అలస్కాకు నావికుల తాకిడి పెరగసాగింది. 1800వ శతాబ్దం తొలినాళ్లలో రష్యా వైపుగా అమెరికా భూభాగం విస్తరణ శరవేగంగా జరిగింది. ఈనేపథ్యంలో అలస్కాతో పాటు పసిఫిక్ సముద్ర తీరంలోని తమ సైనిక స్థావరాలను బలోపేతం చేయడంపై రష్యా పెద్దగా ఫోకస్ చేయలేకపోయింది.

**బ్రిటన్‌కు కాకుండా అమెరికాకు**

1860వ దశకం తొలి నాళ్లలో రష్యా చక్రవర్తి అలెగ్జాండర్ 2 అనూహ్య ఆలోచన చేశారు. తమ ఆధీనంలో ఉన్న అలస్కా ప్రాంతాన్ని అమ్మేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. రష్యా సరిహద్దుల్లో ఉన్న కీలకమైన అలస్కా ప్రాంతం బ్రిటన్ చేతికి చిక్కొద్దు అంటే దాన్ని మరేదైనా ఇతర దేశానికి విక్రయించడమే మంచిదని భావించారు. దీంతో అలస్కాను కొనేందుకు అమెరికా ముందుకు వచ్చింది. 1867 సంవత్సరం మార్చి 30న కేవలం రూ.63 కోట్లకు అలస్కాలోని 1.5 మిలియన్ చదరపు కి.మీ ఏరియాను అమెరికాకు రష్యా అమ్మేసింది. ఒక ఎకరాన్ని సగటున 4 పైసలకే విక్రయించింది. ఈ డీల్‌లో నాటి అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ సీవార్డ్ కీలక పాత్ర పోషించారు. అప్పట్లో ఈ డీల్‌ను చాలామంది తప్పుపట్టారు. అలస్కా పనికిరాని ప్రదేశమని విమర్శించారు. సీవార్డ్ మూర్ఖత్వం వల్లే ఈ డీల్ జరిగిందన్నారు. ఆ డీల్‌ను 'సీవార్డ్స్ ఐస్ బాక్స్' అని పిలిచారు. అలస్కాలో ఐస్ తప్ప ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అలస్కాను పొందడం ద్వారా ఉత్తర పసిఫిక్ ప్రాంతంలోని జపాన్, చైనా, రష్యా, కెనడా, మెక్సికో, దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్ లాంటి దేశాలకు అమెరికా భౌగోళికంగా చేరువైంది. ఇది అప్పట్లో విమర్శలు ఎదుర్కొన్నా.. తర్వాత కాలంలో అమెరికాకు ఎంతగానో ఉపయోగపడింది.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# భారీ వర్షాలకు శిథిల భవనాలు జర పదిలం

- నగరంలో వందేళ్లకు చేరిన పాత భవనాలు
- 80 ఏండ్లు దాటిన పాత భవనాలకు కొత్త రంగులు
- ప్రతి ఏటా నోటీసుల తంతు.. ప్రజల ప్రాణాలతో టౌన్ ప్లానింగ్ చెలగాటం
- ప్రజలు అప్రమత్తంగా లేకపోతే భారీ నష్టం



**వరంగల్, హన్మకొండ మహా;** ఓ వైపు ముసురు మరోవైపు భారీ వర్షాలు. గ్రేటర్ వరంగల్ నగరంలో వందల సంఖ్యలో శిథిలావస్థకు చేరిన నివాస గృహాల తో పాటు వ్యాపార వాణిజ్య సముదాయాలు మెయిన్ రోడ్డు పైనే చాలా వరకు ఉన్నాయి. గతంలో హనుమకొండ, పైడిపల్లి, వరంగల్ మెయిన్ రోడ్డు మండి బజార్, చార్ బోలి, లో భారీ వర్షాలకు రాత్రికి రాత్రే భవనాలు కుప్ప కూలి అమాయక ప్రజలు చనిపోయిన సంఘటనలు మనం చూసాం. కండ్ల ముందే నిండు ప్రాణాలు పోయిన డబ్బు వ్యామోహంతో యజమానుల తీరులోనూ మార్పురాలేదు. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు నగరంలో శిథిలవస్థకు చేరిన భవనాల పర్యవేక్షణలో పూర్తిగా విఫలమయ్యారని స్థానిక ప్రజల వాదన. వర్షాకాలం రాగానే ముందుగా కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తో కలిసి శిథిలావస్థకు చేరిన భవనాల పై సమావేశాలు నిర్వహిస్తారు. సమావేశంలో బల్దియా పెద్దలు ఆదేశించినట్టుగా నగరంలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలకు ప్రతి సంవత్సరం లాగే టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు సిబ్బంది తో కలిసి యజమానులకు నేరుగా లేదా పాత భవనాలకు నోటీసులు అంటిస్తారు దీంతో వారి పని అయిపోతుంది. కనీసం యజమానుల వైపు నుండి ఎదురయ్యే సమస్యలను టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారులు పట్టించుకోరని ఉద్యోగుల మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. బల్దియా అధికారులు శిధిలావస్థకు చేరిన భవన యజమానులకు వీటిపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారని ప్రతి ఏటా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని నగర ప్రజలు వాపోతున్నారు. నగరంలో ఇలాంటి శిథిల భవనాలు, ఇళ్లు వందల సంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా వరంగల్ పోచమ్మ మైదాన్ నుండి స్టేషన్ రోడ్ వరకు, దేశాయిపేట, ఎల్లం బజార్, లక్ష్మీపురం, గిర్మాజీపేట, మండి బజార్, జేపిఎన్ రోడ్డు, పిన్న వారి వీధి, విశ్వకర్మ వీధి, రామన్నపేట, కరీమాబాద్, శివనగర్, ఎస్ ఆర్ తోట, వేణు రావు కాలనీ, హనుమకొండ కొత్తూరు రెడ్డి కాలనీ సోమిడి, డీజిల్ కాలనీ కాజీపేట, ప్రాంతాల్లో 80 ఏళ్లకు పైగా పాత భవనాలు ఉన్నాయని వీటిని గుర్తించి, కూలగొట్టడంలోనే అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పాత ఇళ్లు, భవనాలను గుర్తించి ప్రజా భద్రత దృష్ట్యా వాటిని కూల్చేయాల్సిందిగా యజమానులకు నోటీసులు ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు కూడా ఉన్నప్పటికీ అధికారులు యజమానులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా వరంగల్ నగరంలోని మండి బజార్, నిజాం పుర, జెపిఎన్ రోడ్, పిన్న వారి వీధి, స్టేషన్ రోడ్డు గిర్మాజీపేట, లో గల వీళ్లకు, వాణిజ్య వ్యాపార సముదాయాలు శిథిలావస్థకు చేరిన భవనాలకు మరమ్మతులు చేసి రంగులు వేయించారు. గ్రేటర్ వరంగల్ తో పాటు వర్ధన్నపేట, నర్సంపేట పురపాలికల్లోనూ శిథిలావస్థకు చేరిన భవనాలు ఉన్నాయి. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం కావాల్సిన ఆవశ్యకతపై ప్రత్యేక కథనాన్ని మీ మహా పత్రికలో మీ ముందుకు తెచ్చాం.

**నిబంధనలు ఇలా..**

నిబంధనల ప్రకారమైతే 50 ఏళ్లు దాటిన భవనాలు, నివాస గృహాలను గుర్తించి నోటీసులు ఇవ్వాలి. స్ట్రక్చర్ స్టెబిలిటీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని కోరాలి. అవసరమైతే బల్దియా ఇంజినీర్లు పాత భవన నిర్మాణాల పటిష్ఠతను పరిశీలించాలి. శిథిలావస్థకు చేరినట్లు తేలితే వెంటనే ఇల్లు ఖాళీ చేయించాలి. ప్రజా భద్రత దృష్ట్యా ఇంటిని కూల్చివేస్తామని నోటీసు ఇచ్చి ఏడు రోజుల్లోపు తొలగించాలి. ఈ నిబంధనలకు విరుద్ధంగా ఇటు యజమానులు, అటు బల్దియా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ వ్యవహరిస్తున్నది. ఇప్పటికైనా నగర కమిషనర్ స్పందించి పాత భవనాల పై ప్రత్యేక ఆదేశాలు జారీచేసి భారీ వర్షాల నేపథ్యంలో బల్దియా అధికారులు చొరవ తీసుకొని నగరంలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు వేడుకుంటున్నారు .

# హిందూ పండుగలకు ఆంక్షలు పెట్టడం సరికాదు

## వరంగల్ ఏ ఎస్పీ శుభం ప్రకాష్ కు వినతిపత్రం అందజేత బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**మహా:** వరంగల్ నగరంలో వినాయక మండపాలను ఏర్పాటు చేయు నిర్వాహకులకు అలాగే భక్త మండలి ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా దిగ్విజయంగా నిర్వహించడం కోసం శనివారం వరంగల్ ఏ ఎస్పీ శుభం ప్రకాష్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ చారిత్రాత్మక ఓరుగల్లు నగరంలో గత అనేక సంవత్సరాలుగా వినాయక చవితి పండుగను మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ పండుగను యూత్ అసోసియేషన్లు , భక్తమండలి , కాలనీ సంఘాలు కమిటీలుగా ఏర్పడి వారి ప్రాంతాలలోని ప్రధాన కూడలి, కాలనీ లలో మండపాలను ఏర్పాటు చేసి, నవరాత్రులు పూజలు చేసి మన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అందుచేత వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే మండపాలకు ఎటువంటి అసౌకర్యం ఆటంకాలు జరగకుండా తగిన వసతులు కల్పించి భక్తి భావంతో వినాయక చవితి నవరాత్రులు దిగ్విజయంగా జరుగుటకు పోలీసులు అన్ని విధాల సహకరించాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా తరపున కోరడం జరిగింది. అధ్యక్షుడి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, జిల్లా నాయకులు పొట్టి శ్రీనివాస్ గుప్తా, ముంద్రాతి వెంకటేశ్వర్లు, కొంతం సంగీత్, సీతా నాగరాజు, వెనిశెట్టి రోహిత్, ధర్మపురి రామారావు, గబ్బేట ప్రవీణ్ పాల్గొన్నారు.



## వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

**వరంగల్ మహా;** ఎర్రబెల్లి ప్రదీప్ రావు వారి బృందంతో కలిసి వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఇతర వ్యాపారవేత్తలు, షేర్ హోల్డర్స్ ను వారి నివాసాల్లో బ్యాంకు మాజీ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో పాటు వారి కమిటీ సభ్యులు చేసిన బ్యాంకు అభివృద్ధి పై వారికి తెలియజేసి వారి అమూల్యమైన ఓటును ప్రదీప్ రావు ప్యానల్ కు వేయాలని కోరడం జరిగింది. వీరితోపాటు ఎన్నికల్లో పోటీదారులు తోట జగన్నాథం, ముందాడ వేణుగోపాల్, చకీలం ఉపేందర్, కూరపాటి చంద్రమౌళి, వద్నాల సదానందం, సత్య మోహన్, నీల మల్లేశం తో పాటు చాంబర్ సభ్యులు వ్యాపారులు పాల్గొన్నారు.



## దేవరాంపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం, మహా :** రేగులగూడెం గ్రామ పంచాయతీలోని దేవరామ్పల్లి గ్రామం లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన హర్షవర్ధన్ ఉట్టి కొట్టగా మొదటి బహుమతి, జనగాం రాజబాబుకు బహుమతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు సహకారం తో ప్రైజులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వి వంశవర్ధన్ రావు నవీన్ రావ్, రాహుల్ రెడ్డి, గ్రామానికి చెందిన కామెడీ ప్రమోద్, కొండపర్తి మురారి,ఏ ఎం సి చైర్మెన్ పిలమారి రమేష్, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా:** రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులలో, లెవెల్ కాజ్వే ల పై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రవాహంలో కండోమ్ ప్యాకెట్లు

**మందమర్రి, మహా :** మందమర్రి మండల కేంద్రంలో కురిసిన భారీ నీటి ప్రవాహంలో కండోమ్ ప్యాకెట్లు దర్శనమిచ్చాన ఘటన శనివారం రెండవ జూన్ భాగ్యనగర్ కాలనీ మురికి కాలువలో చోటు చేసుకుంది. గత మూడు రోజులుగా రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తాయని తెలంగాణ ప్రజలకు ఉన్నతాధికారులు సూచనలు, హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆ నీటి ప్రవాహం లో భారీగా "కండోమ్" [నిరోద్] ప్యాకెట్లు వేల సంఖ్యలో కొట్టుకు వచ్చాయి. వీటిని చూసిన స్థానికులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల (ఐ.సి.టి.సి.) ఇంటిగ్రేటెడ్ కౌన్సింగ్ టెస్టింగ్ సెంటర్ లలో ఉంచవలసి ఉంది. వీరు ఆన్.జి. వో ల ద్వారా పట్టణంలోని వివిధ వాడలకు పంపిణీ చేస్తారు. వీటిని నిర్లక్ష్యం చేయడంతో వరదనీటి పలు అయ్యాయి. ఇలా నిర్లక్ష్యంగా వరదల్లో కొట్టుకు రావడంపై స్థానికులు ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వై ఆకారం బ్రిడ్జికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

ముక్కెర రామస్వామి డిమాండ్



**వరంగల్ మహా;** ఎం సి పి ఐ యు పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో శిథిలావస్థలో ఉన్న వై ఆకారం బ్రిడ్జిని నాయకులు, కార్యకర్తలు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ వరంగల్ వై ఆకారం బ్రిడ్జి 10 సంవత్సరాలు నిండక ముందే బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందన్నారు. బ్రిడ్జి మొత్తం గుంతలు పడి ఇనుప సలాకులు, కంకర తేలడం తో వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ నగర ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. రాత్రి పూట వీధిలైట్లు లేక ప్రతిరోజు వేలాదిమంది టూ వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ నడుపుతున్న వాహనదారులు గుంతలలో పడి కాళ్లు చేతులు విరిగి ఆసుపత్రి పాలవుతున్నారు. కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసి బ్రిడ్జిని నిర్మించిన కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఐరన్ సిమెంటు తదితర సామాగ్రిని వాడడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ విషయంలో అనేకసార్లు ధర్నాలు చేసిన ఆర్ అండ్ బి అధికారులు ప్రజాప్రతినిధులు ఏమాత్ర పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే బ్రిడ్జిని మరమ్మతులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగ్గని మల్లికార్జున్ నగర్ కమిటీ సభ్యులు బావు రామస్వామి శివ హమాలి సంఘం నాయకులు అడప యాదగిరి బిక్షపతి రాజ్ కుమార్ గట్టయ్య గుమాస్తా సంఘం నాయకులు రాజేందర్ మనోరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో భారీ వర్షం

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలో శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి లక్షట్ పేట, బెల్లం పల్లి, చెన్నూరు చుట్టుపక్కల గ్రామాలలోని నివాస గృహాలకు వరద నీరు ఆందోళనకు గురిచేసింది. తద్వారా ఇంట్లోని బియ్యం, బట్టలు, డబ్బులు తడిసి ముద్దయ్యాయి. పలువురి వంట సామాగ్రి వరద నీటికి కొట్టుకుపోయింది. జన్నారం మండలం రోటి గూడలో వంతెన పైనుండి వరద నీరు ప్రవహించింది. దానితో పలు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అకాల వర్షాల వల్ల వారి పంటలు నీటిలో మునిగిపోయాయి. ఇక సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియా కే.కే ఓసి ప్రాజెక్ట్ పరిశ్రమలో వర్షపు నీరు గనులకు చేరి ఉత్పత్తికి అంతరాయం కలిగింది. దానితో 90 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. 2,3 జూన్ లోనీ కార్మికుల నివాస గృహాలకు వరద నీరు చేరడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఘటన స్థలానికి చేరుకొని తన సిబ్బందితో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. 50 సంవత్సరాల క్రితం కట్టిన సింగరేణి గృహాలను కూల్చివేసి వాటి స్థానంలో కొత్త నివాస గృహాలను ఏర్పాటు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. రెండు మూడు రోజులుగా జిల్లాలకు కురుస్తున్న భారీ వర్షాల వల్ల కడెం ప్రాజెక్టు నిండు కుండలా తయారైంది. దీనితో అధికారులు శనివారం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేశారు. ఇది ఇలా ఉండగా మంచిర్యాల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు విస్తరంగా కురుస్తున్న వర్షాలకు నీరు విరివిగా చేరుతోంది. దీనితో అధికారులు ఎత్తివేసి నీటిని గోదావరిలోకి వదిలేశారు.

# మంచిర్యాల జిల్లాలో భారీ వర్షం

## సింగరేణి నివాస గృహాలకు వరద నీరు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలో శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి లక్షట్ పేట, బెల్లం పల్లి, చెన్నూరు చుట్టుపక్కల గ్రామాలలోని నివాస గృహాలకు వరద నీరు ఆందోళనకు గురిచేసింది. తద్వారా ఇంట్లోని బియ్యం, బట్టలు, డబ్బులు తడిసి ముద్దయ్యాయి. పలువురి వంట సామాగ్రి వరద నీటికి కొట్టుకుపోయింది. జన్నారం మండలం రోటి గూడలో వంతెన పైనుండి వరద నీరు ప్రవహించింది. దానితో పలు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అకాల వర్షాల వల్ల వారి పంటలు నీటిలో మునిగిపోయాయి. ఇక సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియా కే.కే ఓసి ప్రాజెక్ట్ పరిశ్రమలో వర్షపు నీరు గనులకు చేరి ఉత్పత్తికి అంతరాయం కలిగింది. దానితో 90 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. 2,3 జూన్ లోనీ కార్మికుల నివాస గృహాలకు వరద నీరు చేరడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఘటన స్థలానికి చేరుకొని తన సిబ్బంది తో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. 50 సంవత్సరాల క్రితం కట్టిన సింగరేణి గృహాలను కూల్చివేసి వాటి స్థానంలో కొత్త నివాస గృహాలను ఏర్పాటు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. రెండు మూడు రోజులుగా జిల్లాలకు కురుస్తున్న భారీ వర్షాల వల్ల కడెం ప్రాజెక్టు నిండుకుండలా తయారైంది. దీనితో అధికారులు శనివారం ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేశారు. ఇది ఇలా ఉండగా మంచిర్యాల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు విస్తరంగా కురుస్తున్న వర్షాలకు నీరు విరివిగా చేరుతోంది. దీనితో అధికారులు ఎత్తి వేసి నీటిని గోదావరిలోకి వదిలేశారు. మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీ కాలనీలో ఎటు చూసినా వరద నీటితో దర్శనమిచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా మంచిర్యాల మహానగరంలో మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని అధికారులు అంటున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం కనబడుతోంది. పట్టణంలోని నాళల మీద కొంతమంది భవనాలు కట్టడం వల్ల వర్షపు నీరు రోడ్ల మీదికి వచ్చి పట్టణంలోని వివిధ వాడలలోని నివాస గృహాలకు చేరింది. మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, సీఐ ప్రమోదరావు లా పోలీస్ బృందం రాళ్లవాగు, గంపలపల్లి, కొమ్ముగూడెం, గోదావరి నది పరివాసిక ప్రాంతాలను ఆనుకొని ఉన్న వాగులను పర్యవేక్షించారు.

# అధైర్య పడకండి అండగా ఉంటా..

మరణించిన కుటుంబాలను పరామర్శించిన నన్నపునేని



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 41 డివిజన్ లోని పలు కాలనీలలో కొన్ని రోజుల క్రితం మరణించిన పసునూరి బుచ్చమ్మ, వడ్నాల దశరథం, మహమ్మద్ యాకుబ్మియా, మహబూబ్, వనపర్తి దయాకర్ వీరి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన గ్రేటర్ వరంగల్ తొలిమేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో 41 డివిజన్ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, శీనన్న, నాయకులు మంద సతీష్ పులపాక భాస్కర్ బొల్లం సంజీవ పాల్, పుట్ట రాధిక, మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ, నజీర్, షరీఫ్, అఫీనా, ముఖ్య నాయకులు బాలు, విజయ్,కృష్ణ,చంద్రయ్య సాగర్ ప్రభాకర్ కార్యకర్తలు పరామర్శించడం జరిగినది



## ప్రైవేట్ ఉపాధ్యాయులను ప్రభుత్వము గుర్తించాలి

ఆమనగల్లు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ

**ఆమనగల్లు,మహా:** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర ప్రభుత్వము గుర్తించాలని ఆమనగల్లు మండల ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు.శనివారము ఆమనగల్లు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రైవేటు ఉపాధ్యాయుల కృషిని గుర్తించి, సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో సత్కరించాలని కోరారు. రాష్ట్రంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల కోసం నిరంతరము కృషి చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులను యాజమాన్యాలు ప్రభుత్వము గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి నజీర్,శ్రీను, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా;** వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డుప్రమాదాలకు కారణమవు తున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరపున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించబడుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఆగస్టు 09వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 324 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 16 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 3,95,400/ జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 121 కేసులు నమోదు కాగా, నలుగురుకి జైలు శిక్ష పడగా, 1,36,400/రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల 106 కేసుల్లో ఐదుగురికి జైలు శిక్ష పడగా, 1,69,300/జరిమానా, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 97 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 89,700/ జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వాహనదారులకు సూచిస్తూ – “మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.



## కొత్తవాడలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ లోని బొల్లు కృష్ణ ఆధ్వర్యంలో గత 15 సం రాలుగా శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిప్ప వెంకటేశ్వర్లు, ఆడెపు శ్రీనివాస్ విచ్చేసి జన్మాష్టమి వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులకు నోట్ బుక్స్ స్టేషనరీ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దామెర రాజ్ కమల్, గౌండా శ్రీను, బొల్లు సతీష్, బాసాని కరుణాకర్, మండల కిషన్ రొడ్డబోయిన రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో వర్ష భీభత్సం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నిండుకుండలా జలాశయాలు
- మునిగిన పంటపొలాలు
- క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన
- ఎన్డీఆర్ఎఫ్ బృందాలచే సహాయక చర్యలు





**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాలో వర్షం భీభత్సం సృష్టించింది. శనివారం ఉదయం నుండి దాదాపు నాలుగు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి జిల్లా అతలాకుతలమయింది. కొన్నిచోట్ల రహదారులు దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని దుర్గానగర్ , మావల, శాంతినగర్, సుభాష్ నగర్,మహాలక్ష్మివాడ,తిర్పెల్లి, జీఎస్ ఎస్టేట్,టీచర్స్ కాలనీ, హ్యాండీక్యాప్డ్ కాలనీ, తదితర కాలనీలు నీట మునిగాయి. ఇండ్లలోకి నీరుచేరి నిత్యావసర సరుకులు తడిచిపోయాయని బాధితులు వాపోయారు.ఇళ్లలోకి చేరిన నీటిని బకెట్లతో బయటకు పారబోసారు. పట్టణంలోని నటరాజ్ థియేటర్ ఆవరణలో మోకాళ్లలోతు నీరు చేరింది. దీంతో మార్నింగ్ షో ఆట రద్దు చేసారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పత్తి సోయా, కంది పంటలు మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. తాంసీ మండలం ఖోడద్ హస్నాపూర్ వద్దగల లో లెవల్ వంతెన పైనుండి నీరు ప్రవహించి రాకపోకలకు అంతరాయం కలిగింది. దాదాపు 8గంటల తర్వాత తిరిగి రాకపోకలు మొదలయ్యాయి. శనివారం జిల్లా వ్యాప్తంగా 2078 మిమీ వర్షాపాతం నమోదైంది.తాంసి లో అత్యధికంగా 170.6 మి.మీ,ఉట్నూర్ లో అత్యల్పంగా 64.2 మి.మీ వర్షం కురిసింది. ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్ గూడ చెరువుకు గండి పడి దిగువ ప్రాంతాలలోని దాదాపు 2వందల ఎకరాల్లోపంట చేలు వరద ధాటికి కొట్టుకపోయాయి. గత ప్రభుత్వం చెరువు కట్ట పనులు నాసిరకంగా నిర్మించడంతోనే గండి పడినట్టు విమర్శలున్నాయి. తర్నం లోలెవల్ వంతెనపై రెండు లారీలు వరదలో చిక్కుకున్నాయి. స్థానికులు డ్రైవర్లను రక్షించారు. లక్ష్మీపూర్ వాగు ఉధృతంగా ప్రవహిండంతో నీరు ఇండ్లలోకి చేరింది.రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. జిల్లా సరిహద్దులోని పెన్ గంగా నది లోకి భారీగా వరద నీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తోంది. జైనథం మండలం ఆనంద్ పూర్ బ్రిడ్జి పైనుండి నీరు ప్రవహించింది. మధ్యాహ్నం వర్షం పూర్తిగా తగ్గడంతో సహాయక చర్యలు ఊపందుకున్నాయి. నాలుగు గంటల బీభత్సం తర్వాత వరుణుడు శాంతిచడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

**అధికారుల పర్యటన**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎస్పీ అఖిల్ మహాజన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, రెవెన్యూ, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించారు.గుడిహత్నూర్ మండలంలో ఎగువన ఉన్న మల్కాపూర్ చెరువు కు వరద ప్రవాహం పెరగడంతో సీతాగోంది సమీపంలో కూలీ పనులు చేసుకునే ఏడుగురు వరదల్లో చిక్కుకున్నారు.విషయం తెలుసుకున్న కలెక్టర్ ఎస్పీలు వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షపాతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శనివారం కలెక్టర్ రాజర్షిషా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేయాలని, అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.

**టోల్ ఫ్రీ నంబర్లు**

జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 1800 425 1939, మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్: 94921 64153 అత్యవసర సహాయక చర్యల కోసం టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్‌ను మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు తక్షణ సహాయం, ఫిర్యాదుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించవచ్చునని సూచించారు.

# కారు ప్రమాదంలో.. గంజాయి ముఠా గుట్టురట్టు

- అబ్దుల్లాపూర్మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన
- 20 కిలోల గంజాయి ప్యాకెట్లు పోలీసుల స్వాధీనం
- ఒడిషా నుంచి మహారాష్ట్రలోని నాగ్పూర్ తరలింపు



**అబ్దుల్లాపూర్మెట్,మహా:** కారు ప్రమాదం చోటు చేసుకోవడంతో.. కారులో గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టురట్టయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం ప్రాంతంలో టీఎస్26 డీ 1004 నెంబర్ గల కారు డివైడర్ను ఢీకొట్టి ప్రమాదానికి గురైన్నట్లు స్థానికులు పోలీస్ పెట్రోలింగ్ వాహనానికి సమాచారం అందించారు. వెంటనే వారు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా.. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండి డ్రైవింగ్ చేయడం వలనే ఈ ప్రమాదం జరిగిన్నట్లు గుర్తించి... కారును పూర్తిస్థాయిలో పరిశీలించి అందులో మద్యం బాటిల్స్, గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించి అబ్దుల్లాపూర్మెట్ పోలీస్టేషన్ తరతలించారు. కారు డ్రైవర్ది మహబూబాబాద్ జిల్లా, పుల్లూరు మండలం, బీఆర్ఎం తండా గ్రామానికి చెందిన భూక్య మధు గుర్తించారు. మధుకు ఖమ్మం జిల్లా, ఎన్టీఆర్ సర్కిల్కు చెందిన సాదిబ్ అనే స్నేహితుడు ఉన్నాడు. సాదిబ్ సూచన మేరకు గంజాయి తరలించే ఒప్పందానికి మధు ఒప్పుకున్నాడు. ఒడిషా నుంచి మహారాష్ట్ర గంజాయిను సొంతంగా తరలిస్తే వచ్చి ఎక్కువ పొందవచ్చని మధుకు ఆశచూపించి ఒప్పించాడు. గంజాయి రవాణకు మధు అంగీకరించడంతో సాదిబ్బు రూ.50వేలు ఇచ్చి.. 13-08-2025న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాజమండ్రిలోని గోకవరంకు వెళ్లి అక్కడ ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తికి మరో రూ.45000 ఇచ్చి గంజాయి ప్యాకెట్లను కొనుగోలు చేశాడు. మధు దారి ఖర్చుల కోసం రూ.5వేలు తన దగ్గరనే ఉంచుకున్నాడు. 14-08-2025 రాజమండ్రి నుంచి ఖమ్మం జిల్లా ఖానాపురం వచ్చి.. 15-08-2025న హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని నాగ్పూర్కు వెళ్లే క్రమంలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం వద్ద డివైడర్ను ఢీకొట్టడంతో కారు ప్రమాదానికి గురికావడంతో కారులో గంజాయి బగోతం బయటపడింది. రాజమండ్రిలో గంజాయి అప్పజెప్పిన ఓ గుర్తు తెలియని ఆచూకీ లభించలేదని పోలీసులు తెలిపారు. ఖమ్మం జిల్లా చెందిన సాదిబ్, కారుడ్రైవర్ మధులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అబ్దుల్లాపూర్మెట్ ఇన్ స్పెక్టర్ వి. అశోక్రెడ్డి తెలిపారు. గంజాయిని తరలించి నిందితుడిని కోర్టు ముందు హాజరు పరచనున్నట్లు తెలిపారు.




## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు బారికేడ్లు

**ఆమనగల్లు, మహా:** ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, బందోబస్తులకు,రోడ్డు ప్రమాదాలు, రోడ్ల పైన ఇతర అవసరాల కొరకు బారికేడ్లు పనిచేస్తాయని ఆమనగల్లు ఎస్ఐ వెంకటేష్ అన్నారు.శనివారం ఆమనగల్లు పట్టణంలోని లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ & ఫెర్టిలిటీ సెంటర్ తరపున డాక్టర్ శారద ఆధ్వర్యంలో బారికేడ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని తెలిపారు.

## ఈనెల 18న ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, మహా:** ఈనెల 18న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఆమనగల్లు మండల పరిసర గ్రామాల ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. కంటి చికిత్స శిబిరానికి వచ్చేవారు గుర్తింపు కార్డు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన తెలిపారు.



## వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి

**ఊరేగింపులో జాగ్రత్తలు పాటించాలి**

**ఎసిపి శ్రీకాంత్ గౌడ్**

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ మండలం, పెద్ద షాపూర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో , వినాయక చవితి సందర్భంగా మండపాల సభ్యులతో, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, పీస్ ఫుల్ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. మండపాల సభ్యుల ఉద్దేశించి ఏసిపి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి. మండపాల దగ్గర జాగ్రత్తగా ఉండలన్నారు. ఊరేగింపు విషయాల్లో పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు సంబంధించిన మండపాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి

**పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు జైలుకే ఆదిభట్ల సీఐ రవికుమార్**

**రంగారెడ్డి మహా:** యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు వారిపై దృష్టి సారించాలని సిఐ రవికుమార్ అన్నారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని, తుక్కుగూడ మున్సిపాలిటీ, రావిరాలలో సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, సరైన పత్రాలు లేని వాహనాలకు చలాన్లను విధించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... యువత చెడుదారి పట్టకుండా తల్లి దండ్రులు వారిపై దృష్టి సారించాలని అన్నారు. చిన్న వయస్సులోనే యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గ్రామస్తులకు తెలియజేశారు. చదువుకునే సమయంలో చదువుపై దృష్టి పెట్టకుండా విద్యార్థులు, యువకులు పక్కదారి పడుతున్నారని సిఐ తెలిపారు. బాల బాలికలు ద్విచక్ర వాహనాలు, కార్లు నడిపితే పూర్తి బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు. మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. తమ పిల్లలను చిన్న వయస్సులోనే క్రమశిక్షణలో పెట్టాలని అన్నారు.



గ్రామంలో అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా తిరిగితే వెంటనే 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ లేకుండా రోడ్డుపై వెళ్లరాదని, సరైన పత్రాలు లేని వాహనాన్ని నడపరాదని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలకు, యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, ఇతర పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో మహారాజ్ యువజన సంఘం భవనం ఏర్పాటు**

**రంగారెడ్డి జిల్లా మహా:** ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలలో వేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న, మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,



కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల శివకుమార్, నూకం మల్లేష్, బైకని ఐలయ్య, నూకం జంగయ్య, నూకం రాయుడు, నూకం యాదయ్య, ఆవ శ్రీశైలం, నూకం రాజు, ఆవ విగ్నేష్, తలారి నాగరాజు, నూకం రమేష్, తలారి శంకరయ్య, నూకం భాస్కర్, చీమర్ల లింగం, చీమర్ల శ్రామిక్, బోయిని పవన్, వెంకట్ రెడ్డి, బోయిని ప్రశాంత్, నూకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**రంగారెడ్డి జిల్లా మహా:** అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. శనివారం యాచారం మండలం, గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టా కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఇప్పటికే వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, 500కే సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై



ఉండాలని ఎమ్మెల్యే రంగారెడ్డి కోరారు. భక్తులకు ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దైవ సేవలో పాల్గొనాలని, దైవానుగ్రహం పొందాలని ఆయన భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్లు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

- విద్యతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలి
- మాజీ సర్పంచ్ బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి
- నేడు హాజరుకానున్న మాజీ సిబిఐ అధికారి జెడి లక్ష్మీనారాయణ

**రంగారెడ్డి జిల్లా మహా:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యతో పాటు, ఆటలు కూడా ముఖ్యమని బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ రాంరెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం, ఉప్పరిగూడ గ్రామ సమీపంలో మాజీ సర్పంచ్, బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బూడిద రాంరెడ్డి ఆధ్వర్యంలో, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గస్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని



కలిగిస్తాయని, విద్యతో పాటు, ఆటలు కూడా ముఖ్యమని బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క క్రీడలతో భవిష్యత్తులో రాణించాలని ఆయన అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు అయినటువంటి గంజాయి డ్రగ్స్, ఇవే కాకుండా ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, చెడు దారిలో పట్టకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ, క్రీడలపై మక్కువ పెంచేలా, ఆటపాటలతో పాటు విద్య కూడా ముఖ్యమని వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని 34 ప్రభుత్వ పాఠశాలల నుంచి వెయ్యి 50 మంది బాలురు, బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. రెండు రోజులు నిర్వహించే ఆటల పోటీలకు, నేడు (ఆదివారం) ముఖ్యఅతిథిగా మాజీ సిబిఐ అధికారి జేడీ లక్ష్మీనారాయణ హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు రాంరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు బూడిద నర్సింహారెడ్డి, ముఠా గోపాల్, అజయ్, రవీందర్, ప్రభుత్వ పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు పరమేష్, విద్యార్థులు, క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

## మన ప్రాంతం.. మన వ్యాపారం

- 18న ఆమనగల్లు బంద్
- ఆమనగల్లు పట్టణ వ్యాపారులు పిలుపు
- మార్వాడీ గోబ్యాక్ అంటూ కరపత్రాలు

**ఆమనగల్లు, మహా :** మార్వాడీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా ఆమనగల్లు పట్టణంలో వ్యాపారస్తులు ఏకమయ్యారు.ఈ నెల 18న ఆమనగల్లు పట్టణ బంద్కు పిలుపునిచ్చారు. మన ప్రాంతం.. మన వ్యాపారం పేరిట కిరాణా, వర్తక, వస్త్ర, స్వర్ణకార సంఘాల వ్యాపారులందరూ ఆందోళనకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే ఆయా సంఘాల వ్యాపారులుసన్నాహక సమావేశం నిర్వహించారు. కొత్తవారు రాకుండా చూసుకోవాలని ప్రస్తుతం కిరాణా, హార్డ్వేర్, జువెల్లరీ. దుకాణాలు నిర్వహిస్తున్న మార్వాడీ వ్యాపారులకు సూచించారు. తమ ఆదేశాలను ఖాతరు చేయకపోతే పోరుబాట పడుతామన్నారు. మార్వాడీ దుకాణాల్లో కార్మికులను కూడా



తమ వారినే పెట్టుకోవడంతో స్థానిక యువతఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. మార్వాడీ వ్యాపారులు గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున కరపత్రాలు ముద్రించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆమనగల్లులో మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా సానిక వ్యాపారులు పోరుబాటకు సిద్ధమైన అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తెరలేపుతుంది.



## హరే కృష్ణ హెరిటేజ్ టవర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వేడుకలను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కోకాపేట్ హరే కృష్ణ హెరిటేజ్ టవర్ లో కృష్ణాష్టమి వేడుకలను హరే కృష్ణ సభ్యులు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుని చల్లని ఆశీస్సులు దీవెనలతో దేశం శాంతి సుభిక్షంగా ఉండాలని ఆయనకోరారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. మరొకసారి ప్రజలందరి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్, ఓ బి సి కన్వీనర్ లక్ష్మీనారాయణ, మణికొండ మాజీ వైస్ చైర్మన్ నరేందర్, కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, మణికొండ మున్సిపల్ అధ్యక్షులు రవికాంత్, నాగేష్, వెంకటేష్, బిక్షపతి యాదవ్, బీరప్ప, మైపాల్, మహేష్‌యాదవ్, మలింగం గౌడ్, విజయ్, శివరాజ్, మధుసూదన్, మన్మోహన్ రెడ్డి, శేఖర్, రామారావు, నర్సింగ్, బిజెపి నాయకులు కార్యకర్తలు హరే కృష్ణ హెరిటేజ్ టవర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ లతో రోడ్లపై ప్రమాదకరమైన విన్యాసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో, సాతాం రాయి జాతీయ రహదారిపై, శుక్రవారం ఇద్దరు యువకులు బైకులతో, ప్రమాదకర విన్యాసాలతో వాహనదారులను, భయభ్రాంతులకు గురి చేశారు. వాహనాలకు ఇబ్బంది కలిగిస్తూ, ప్రమాదకరమైన బైక్ విన్యాసాలకు పాల్పడ్డ, యువకులను ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకొని, లాండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించారు. బైకులపై విన్యాసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు



కచ్చితంగా నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని యువకులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గంజాయి రవాణా చేస్తున్న నలుగురి అరెస్ట్

**ఆమనగల్లు, మహా:** వాహన తనిఖీల్లో భాగంగా 287 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఆమనగల్లు సీఐ జానకిరాం రెడ్డి తెలిపారు. తలకొండపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.తలకొండపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి తలకొండపల్లి క్రాస్ రోడ్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో స్విఫ్ట్ కారులో తలకొండపల్లికి అక్రమంగా గంజాయి పార్సల్ కవర్ లభించిందని,వాహనం లో రవాణా చేస్తున్న మండల కేంద్రానికి చెందిన పద్మ వెంకటేష్, రఘువరన్ హైదరాబాద్ కు చెందిన జోగు రాజు, పిల్లి ప్రవీణ్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ జానకి రామ్ రెడ్డి చెప్పారు. 287 గ్రాముల గంజాయి, కారు, స్కూటీ, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శేఖర్ పాల్గొన్నారు.






## యువకుడి కళ్ళు దానం చేసిన తల్లిదండ్రులు

**ఆమనగల్లు, మహా:** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మారమోని శివఅనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు.అతడి తల్లిదండ్రులు మంజుల, రవి తమ కుమారుడి కళ్లను దానం చేసి మానవత్వం చాటుకున్నారు.ఉస్మానియా ఆసుపత్రిలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి కళ్లను దానం చేయగా, వాటిని మరో ఇద్దరికి అమర్చనున్నారు. ఈ గొప్ప కార్యానికి శివ తల్లిదండ్రులను పలువురు అభినందించారు.



## మస్క్ తొలగించిన సీఈవో.. మళ్లీ ప్యారలల్‌గా దూసుకొచ్చాడు!

ట్విట్టర్ మాజీ సీఈవో పరాగ్ అగర్వాల్ మళ్లీ టెక్ రంగంలోకి అడుగుపెట్టారు. ఆయన స్థాపించిన కొత్త ఏఐ స్టార్టప్ 'ప్యారలల్ వెబ్ సిస్టమ్స్' ఇటీవలే 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.250 కోట్లు) పెట్టుబడులను సమీకరించింది. ఖోస్లా వెంచర్స్, ఇండెక్స్ వెంచర్స్, ఫస్ట్ రౌండ్ క్యాపిటల్ వంటి ప్రముఖ వెంచర్ క్యాపిటల్స్ ఈ సంస్థలో పెట్టుబడి పెట్టాయి.

**ఏఐకి బ్రౌజర్ ఇచ్చినట్లే!**

ప్యారలల్ వెబ్ సిస్టమ్స్ ఒక క్లౌడ్‌బేస్డ్ ఏఐ రీసెర్చ్ ప్లాట్‌ఫారమ్. ఇది ఏఐ మోడల్స్‌కు రియల్ టైమ్ వెబ్ డేటాను యాక్సెస్ చేయగలిగే సామర్థ్యాన్ని కల్పిస్తుంది. సాధారణంగా AIలు ట్రైనింగ్ డేటాపై ఆధారపడతాయి. కానీ లైవ్ వెబ్ సమాచారం చదవడం, నిజమైన సమాచారం గుర్తించడం, సమాధానాలపై విశ్వాస స్థాయిని అంచనా వేయడం వంటివి ప్యారలల్ ప్రత్యేకతలు.

**మానవుల కంటే మెరుగైన అన్వేషణ**

ఈ స్టార్టప్ అభివృద్ధి చేసిన అల్ట్రా8ఎక్స్ (Ultra8x) అనే రీసెర్చ్ ఇంజిన్ 30 నిమిషాల పాటు లోతైన వెబ్ అన్వేషణ చేయగలదు. ఇది ఓపెన్‌ఏఐ జీపీటీ5 (OpenAI GPT5)తో సహా మానవ రీసెర్చర్ల కంటే 10 శాతం మెరుగైన పనితీరును చూపిందని సంస్థ పేర్కొంది.

**ట్విట్టర్ నుంచి టెక్ రీ-ఎంట్రీ**

2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత, సీఈవో పదవిలో ఉన్న పరాగ్ అగర్వాల్‌ను ఎలాన్ మస్క్ తొలగించారు. ఆ తర్వాత పరాగ్ పాలో ఆల్టోలోని కాఫీ షాపుల్లో రీసెర్చ్ పేపర్లు చదువుతూ, కోడ్ రాస్తూ గడిపారు. హెల్త్‌కేర్ ఏఐ స్టార్టప్ ఆలోచించినా, చివరికి ఏఐకి రియల్ టైమ్ వెబ్ డేటాను విశ్వసనీయంగా అందించాలన్న లక్ష్యంపై దృష్టి పెట్టారు.

**మస్క్‌తో రూ.420 కోట్ల సెవరెన్స్ వివాదం**

పరాగ్ అగర్వాల్ ఇంకా 50 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.420 కోట్లు) సెవరెన్స్ పేమెంట్ కోసం మస్క్‌తో కోర్టులో పోరాటం చేస్తున్నారు. మస్క్ "ఫర్ కాస్" అనే కారణంతో చెల్లింపును నిలిపివేశాడు.

## నగరం నలువైపులా భారీ లేఅవుట్లు.. కొత్త వెంచర్లు..

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ దూకుడు

హైదరాబాద్‌లో 'రియల్' దూకుడు పెరిగింది. నగరానికి నాలుగు వైపులా భారీ లేఅవుట్లు, కొత్త వెంచర్లు విస్తరిస్తున్నాయి. మరోవైపు విల్లాలు, బహుళ అంతస్తుల భవనాల విక్రయాల్లో సైతం జోరు పెరిగింది. దాదాపు ఏడాది కాలంగా నెలకొన్న 'రియల్' స్తబ్ధత క్రమంగా పటాపంచలవుతోంది. మహా నగర పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు విస్తరించడంతో పాటు ఫ్యూచర్ సిటీ ప్రణాళికలు, మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, ఔటర్‌రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంటోంది. మరోవైపు ఇటీవల హౌసింగ్ బోర్డు నిర్వహించిన బిడ్డింగ్‌కు సైతం అనూహ్య స్పందన లభించింది. ఫ్యూచర్ సిటీ నుంచి షాద్‌నగర్ వరకు కొత్త వెంచర్లకు డిమాండ్ కనిపిస్తోంది. కొత్తగా విలీనమైన గ్రామాల్లో ఇప్పుడు భారీ వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) పరిధిలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి, మేడ్చల్ తదితర అన్ని జోన్లలో లే అవుట్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతుల్లో జాప్యాన్ని నివారించేందుకు హెచ్‌ఎండీఏ ప్రత్యేకంగా దృష్టి సారించింది. దీంతో కొంతకాలంగా అనుమతుల ప్రక్రియలో వేగం పెరిగింది. ఈ ఏడాది మొదటి ఆరు



నెలల్లోనే 922 అనుమతులను ఇచ్చారు. మరో ఆరు నెలల్లో అనుమతులు రెట్టింపయ్యే అవకాశం ఉంది.

**గతేడాది కంటే ఎక్కువే..**

గత సంవత్సరం 2024లో మొత్తం 878 అనుమతులు మాత్రమే ఇచ్చారు. కానీ ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 922 అనుమతులు ఇవ్వడం విశేషం. గత సంవత్సరం అన్ని అనుమతులపై హెచ్‌ఎండీఏకు రూ.395.13 కోట్ల ఆదాయం లభించగా ఈ సంవత్సరం జూన్ వరకు రూ.519 కోట్లకు పైగా ఆదాయం లభించింది. మరోవైపు 2023 సంవత్సరంలో 1,361 అనుమతులు ఇచ్చారు. రూ.563.32 కోట్ల ఆదాయం లభించింది. నిర్మాణ రంగంలో కొంతకాలం స్తబ్ధత నెలకొన్నప్పటికీ క్రమంగా పుంజుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. టీజీబీపాస్ స్థానంలో కొత్తగా బిల్డ్‌నౌను ప్రవేశపెట్టిన తర్వాత దరఖాస్తు ప్రక్రియ కూడా సులభతరమైంది. క్షణాల్లోనే డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేసే సదుపాయం లభించింది. మరోవైపు దరఖాస్తుదారులకు కూడా ఎలాంటి జాప్యం లేకుండా 'కీ'లు లభిస్తున్నాయి. కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దరఖాస్తు ప్రక్రియ మాత్రం వేగవంతం అయినట్లు అధికారులు తెలిపారు.

**వేలానికి సిద్ధంగా హెచ్‌ఎండీఏ స్థలాలు**

మరోవైపు రియల్ ఎస్టేట్ రంగంలో సానుకూలమైన మార్పు రావడంతో వివిధ ప్రాంతాల్లో ఉన్న స్థలాలు, భూములను ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా విక్రయించేందుకు హెచ్‌ఎండీఏ సన్నద్ధమవుతోంది. గతంలో భూముల అమ్మకాలకు అనూహ్యమైన స్పందన లభించిన సంగతి తెలిసిందే. కోకాపేట్, బుద్వేల్, మోకిల తదితర ప్రాంతాల్లో భారీ స్పందన లభించింది. అలాగే తుర్కయంజాల్, తొర్రూరు, బాచుపల్లి, మేడిపల్లి తదితర ప్రాంతాల్లోనూ హెచ్‌ఎండీఏ ప్లాట్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఇంకా మిగిలిన స్థలాలతో పాటు కొత్త వెంచర్లలోనూ విక్రయాలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బహదూర్‌పల్లి, లేమూరు, ఇన్ముల్ నెర్వా తదితర ప్రాంతాల్లో త్వరలో వేలం నిర్వహించే అవకాశం ఉంది.

# కస్టమర్లకు వింత షాకిచ్చిన ఎస్‌బీఐ

రుణాలను చౌకగా చేయడానికి ఓవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ప్రయత్నిస్తుంటే మరోవైపు దేశంలో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మాత్రం రుణగ్రహీతకు వింత షాకిచ్చింది. ఆర్బీఐ ఇటీవల రెపో రేటును 5.5 శాతానికి తగ్గించినప్పటికీ, ఎస్‌బీఐ గృహ రుణ వడ్డీ రేట్లను పెంచి ఆశ్చర్యపరిచింది. ఈ బ్యాంక్‌లో కొత్త రుణగ్రహీతలకు వడ్డీ రేటు ఇప్పుడు 25 బేసిస్ పాయింట్లు పెరగనుంది. ఎస్‌బీఐ హోమ్ లోన్ వడ్డీ రేట్ల గరిష్ట పరిమితిని 25 బేసిస్ పాయింట్లు పెంచింది. లోయర్ ఎండ్ 7.50 శాతం వద్ద కొనసాగుతుండగా, ఎగువ బ్యాండ్ 8.45 శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. ఈ మార్పు తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్న రుణగ్రహీతలను ఎక్కువగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఎందుకంటే వారు సాధారణంగా అధిక వడ్డీ రేటు పరిధిలోకి వస్తారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం 7.35 శాతం నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేట్లతో గృహ రుణాలను అందిస్తున్నాయి. ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా ఎస్‌బీఐ బాటలో పయనించే అవకాశం ఉంది. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఆర్బీఐ రెపో రేటును వరుసగా మూడుసార్లు తగ్గించింది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించడం వల్ల గృహ రుణాలతో సహా రుణాలపై వడ్డీ రేట్లు తగ్గడం వల్ల పరోక్షంగా ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించడం వల్ల గృహ రుణాలు చౌకగా లభిస్తాయని ఇదే ఎస్‌బీఐ గతంలో ఒక నివేదికను విడుదల చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రీసెర్చ్ సేకరించిన డేటా ప్రకారం.. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు ఇచ్చిన మొత్తం రుణాలలో 60 శాతం ఉన్న ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)తో అనుసంధానించిన రుణాలలో ఈ మార్పు చాలా వెంటనే కనిపిస్తుంది.





# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL





## ప్రాచీన కాలంలో బుల్లి తిమింగలం

ఆస్ట్రేలియా తీరంలో శిలజాన్ని గుర్తించిన సైంటిస్టులు

**వెల్లింగ్టన్:** సముద్రాల్లో తిరుగాడే తిమింగలం పరిమాణం ఎంత ఉంటుందో మనకు తెలుసు. భారీ ఆకారంతో టన్నుల కొద్దీ బరువుండే తిమింగలాలు ఉన్నాయి. కానీ, ప్రాచీన కాలంలో బుల్లి తిమింగలాలు ఉండేవని పరిశోధకులు గుర్తించారు. 2.5 కోట్ల సంవత్సరాల క్రితం నాటి తిమింగలం శిలాజం ఆస్ట్రేలియా సముద్ర తీరంలో లభించింది. దీనికి జంజూసిటస్ దులార్డి అని పేరు పెట్టారు. ఇది చాలా అరుదైన తిమింగలం అని చెబుతున్నారు. తిమింగలాల పరిణామ క్రమాన్ని తెలుసుకోవడానికి తోడ్పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇది ఎంత చిన్నది అంటే సింగిల్ బెడ్‌కు సరిగ్గా సరిపోతుంది. దాని కండ్లు టెన్నిస్ బంతుల సైజ్‌లో ఉన్నాయి. పదునైన దంతాలు కనిపిస్తున్నాయి. అంటే ఇవి ఆహారం కోసం సముద్రంలో ఇతర జీవులను వేటాడేవని తెలుస్తోంది. దీని ముఖం కార్టూన్ క్యారెక్టర్ ముఖాన్ని పోలి ఉంది.

# రష్యా చమురుకి భారత్ దూరమైంది: ట్రంప్ సంచలన ప్రకటన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చమురు కొనుగోళ్ల విషయంలో రష్యాకు భారత్ దూరమైందని ప్రకటించారు. అదే సమయంలో.. భవిష్యత్తులో భారత్‌పై అదనపు సుంకాలు విధించే ఆలోచన కూడా తనకేం పెద్దగా లేదని స్పష్టం చేశారు. అలస్కాలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ ఉక్రెయిన్ శాంతి చర్చలపై భేటీ జరిపిన సంగతి తెలిసిందే. అయితే భేటీకి ముందు విమాన ప్రయాణంలో ది ఫాక్స్‌న్యూస్‌కు ట్రంప్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. "అతను(రష్యా అధినేత పుతిన్‌ను ఉద్దేశించి) ఇప్పటికే ఓ క్లయింట్‌ను కోల్పోయారు. అది 40 శాతం కొనుగోళ్లు జరిపే భారత దేశం. చైనా గురించి కూడా తెలిసిందే. ఆ దేశం కూడా రష్యాతో బాగానే వాణిజ్యం జరుపుతోంది. ఒకవేళ.. పరోక్ష ఆంక్షలు, అదనపు సుంకాలు గనుక విధించాల్సి వస్తే.. అది ఆ దేశాల దృష్టిలో చాలా విధ్వంసకరంగా ఉంటుంది. అందుకే అవసరం అయితే చేస్తాను. అవసరం లేకపోతే ఉండదు" అని అన్నారాయన. అదే సమయంలో.. అలస్కా భేటీ తర్వాత కూడా ట్రంప్ ఇదే




తరహా వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొంటున్న దేశాలపై సుంకాలు గురించి మళ్లీ ఆలోచిస్తానని, రెండుమూడు వారాల్లో దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ట్రంప్ తాజా ప్రకటనపై ఢిల్లీ వర్గాలు స్పందించాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. రష్యాతో చమురు కొనుగోళ్ల నేపథ్యంతో భారత్‌పై ట్రంప్ జులై 30వ తేదీన 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. భారత్ మిత్రదేశమైనప్పటికీ అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు సజావుగా లేవని.. పైగా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా చమురు, ఆయుధాల కొనుగోళ్ల ద్వారా పరోక్ష ఆర్థిక సాయం అందిస్తోందంటూ ట్రంప్ ఆరోపణలు గుప్పించారు. ఈ క్రమంలో.. ఆగస్టు 1వ తేదీ నుంచి ఆ 25 శాతం సుంకం అమల్లోకి వచ్చింది. అయితే తాను చెప్పినా కూడా భారత్ రష్యా ఆయిల్ కొనుగోళ్లు ఆపలేదంటూ ఆగస్టు 6వ తేదీన మరో 25 శాతం పెనాల్టీ సుంకం విధించారు. దీంతో భారత్‌పై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరింది. పెరిగిన ఈ 25 శాతం ఆగస్టు 27వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ట్రంప్ 50 శాతం సుంకాలను భారత్ అన్యాయమని పేర్కొంది. సుంకాలను తాము పట్టించుకోబోమని, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా.. ఎనర్జీ భద్రత, ధరల లాభం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. అయితే.. రష్యాతో చమురు వాణిజ్యం విషయంలో భారత ప్రభుత్వం ఇప్పటిదాకా వెనక్కి తగ్గలేదు. ఆయిల్ కొనుగోళ్లు ఆపేసినట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ఏం ప్రకటించలేదు. అమెరికా టారిఫ్‌లతో బెదిరిస్తున్నప్పటికీ రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయలేదని ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) చైర్మన్ ఏఎస్ సాహ్ని తెలిపారు. "'మాకు రష్యా నుంచి చమురు కొనమని కానీ కొనొద్దనీ కానీ ప్రభుత్వం ఎలాంటి సూచనలు ఇవ్వలేదు. అలాగే రష్యా చమురు దిగుమతులను పెంచుకునేందుకు లేదా తగ్గించుకునేందుకు మేం ప్రయత్నాలు కూడా చేయడం లేదు" అని అన్నారాయన. రష్యా చమురు కొనుగోళ్లను భారత రిఫైనరీలు యథాతథంగానే కొనసాగిస్తున్నాయని, జులైలో ఇది రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లుగా ఉంటే.. ఆగస్టులో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్లకు పెరిగిందని ఓ నివేదిక వెలువడింది. కానీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా కనిపిస్తోంది. ట్రంప్ 50 శాతం టారిఫ్‌ల ప్రభావంతో తాత్కాలికంగా కొంత తగ్గినట్లు పలు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ఇస్తున్నాయి. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందూస్తాన్ పెట్రోలియం.. తదితర సంస్థలు రష్యన్ ఆయిల్‌ను స్పాట్ మార్కెట్ నుంచి కొనడం ఆపేశాయని, రిలయన్స్, నారాయణ ఎనర్జీ లాంటి కొన్ని ప్రైవేట్ సంస్థలు మాత్రం దీర్ఘకాలిక ఒప్పందాలకు అనుగుణంగా కొనుగోళ్లను యధాతథంగా జరుపుతున్నాయన్నది ఆ కథనాల సారాంశం.

# ఇవే ప్రశ్నలు వీళ్లిద్దరినీ కాకుండా.. ఆయన్ని అడిగే దమ్ముందా?

ఏదో అనుకుంటే.. ఇంకేదో జరిగింది. శాంతి చర్చల్లో ముందడుగు పడకపోతే కఠినంగా వ్యవహరిస్తానంటూ రష్యాపై రంకెలు వేసిన ట్రంప్.. అలస్కా చర్చల తర్వాత కాస్త మెత్తబడ్డాడు. ఉక్రెయిన్ శాంతి చర్చలు అర్థరహితంగా ముగిసినట్లు వాళ్ల ప్రకటనలను బట్టి స్పష్టమవుతోంది. ఈ క్రమంలో.. ట్రంప్ ఇంకా అలస్కాలో ఉండగానే పుతిన్ అక్కడి నుంచి నిష్క్రమించడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే.. అలస్కాలో జర్నలిస్టులు సంధించిన ప్రశ్నలను ఇరు దేశాల అధినేతలు స్వీకరించలేదు. తాము చెప్పాలనుకున్నది చెప్పి.. తలోదారి వెళ్లిపోయారు. యాంకరేజ్ విమానాశ్రయంలో, అలాగే చర్చలు ప్రారంభం కావడానికి ముందు పీస్ రూమ్‌లోనూ ఇరు దేశాధినేతలు మీడియా ముందు ఆసీనులయ్యారు. ఆ సమయంలో ఉక్రెయిన్ కాల్పుల విరమణ, యుద్ధంలో సాధారణ పౌరులు మరణించడం లాంటి ప్రశ్నలు పుతిన్‌కు ఎదురయ్యాయి. "సాధారణ పౌరుల్ని చంపడం ఇంకెప్పుడు ఆపుతారు?" అంటూ ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. దానికి పుతిన్ తనకేమీ వినబడడం లేదన్నట్లు సైగ చేసి చూపించారు. అదే సమయంలో "ట్రంప్ మిమ్మల్ని మాత్రమే ఎందుకు నమ్ముతున్నారు?" అని మరో విలేఖరి ప్రశ్నించగా.. జర్నలిస్టుల గోలతో పుతిన్ ఇచ్చిన వివరణ వినిపించనట్లే కనిపించింది.

**పుతిన్‌పై అంతర్జాతీయ నేరస్థుల కోర్టు కేసు ఉన్నప్పటికీ.. అమెరికా భూభాగంలోకి ఎందుకు ఆహ్వానించారు?.**

**ఉక్రెయిన్‌ను నేరుగా భాగం కానీయకుండా కాల్పులవిరమణ డీల్ కుదర్చాలని ట్రంప్ భావిస్తున్నారా?.**

**పుతిన్ ఎలాంటి రాయితీలు ఇవ్వవచ్చు? ట్రంప్ ఏమి అంగీకరించవచ్చు?**

ఇది యుద్ధ విరామానికి దారి తీస్తుందా? లేదంటే రాజకీయ నాటకం మాత్రమేనా? అని ప్రశ్నలు గుప్పించారు. అయితే వీటిలో వేటికి సమాధానాలు రాలేదు. దీంతో.. సోషల్ మీడియా సదరు జర్నలిస్టుల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతోంది. ఇవే ప్రశ్నలను గాజాపై యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహును అడిగే దమ్ముందా? అని నిలదీస్తోంది. "2023 అక్టోబర్ 7వ తేదీన గాజా యుద్ధం మొదలైంది. ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటిదాకా 60 వేలమందికిపైనే మరణించారు. అందులో 70 శాతం మహిళలు, చిన్నారులే ఉన్నారని నివేదికలు గణాంకాలతో సహా చెబుతున్నాయి. అయితే ఈ మరణాలపై నెతన్యాహు ఏనాడూ స్పందించగా పోగా.. కనీసం విచారం కూడా వ్యక్తం చేసింది లేదు. పైగా ఎంతసేపు హమాస్ అంతమే శాంతికి మార్గం అంటూ చెబుతూ వస్తున్నారు. దీనికి తోడు మానవతా సాయం అందకుండా చేశారనే



ఆరోపణలు ఆయపై ఉన్నాయి. ఈ క్రమంలో యుద్ధ నేరాల కింద అంతర్జాతీయ న్యాయస్థానం నెతన్యాహుపై వారెంట్ సైతం జారీ చేసింది. ఈ పరిణామాలపై ఇటు ఇజ్రాయెల్.. అటు అమెరికా జర్నలిస్టులెవరూ ఆయన్ని ప్రశ్నించే సాహసం చేయలేకపోయారు. మరోవైపు.. రెండుసార్లు నెతన్యాహు అమెరికా పర్యటనకు వచ్చారు. ఆ సమయంలోనూ జర్నలిస్టులెవరూ.. గాజా పౌరుల మరణాల గురించి ఎందుకు నిలదీయలేదు?" అని సోషల్ మీడియా కోడై కూస్తోంది. ఇదిలా ఉంటే.. 2022 ఫిబ్రవరిలో మొదలైన ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో లక్షల మంది మరణించారు. మూడున్నరేళ్ల యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టే ఉద్దేశంలో పర్యూయింగ్ పీస్ పేరిట అలస్కా చర్చల్లో పాల్గొన్నారు. ట్రంప్‌పుతిన్‌లు ఐదారుగంటలు అలస్కాలోనే గడపగా.. రెండున్నర గంటలపాటు చర్చలు జరిగాయి. అయితే.. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు అమెరికా అధ్యక్షుడు పట్టుబట్టగా.. అందుకు రష్యా అధినేత ఏమాత్రం సానుకూలంగా స్పందించలేదని తెలుస్తోంది. భేటీకి ముందు జర్నలిస్టుల ప్రశ్నలకు స్పందించని ఇరువురు నేతలు.. సంయుక్తంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లోనూ మీడియా ప్రతినిధులను ప్రశ్నలకు అనుమతించలేదు. మరోవైపు.. అలస్కా చర్చల సారాంశం కోసం రష్యా అధికారుల బృందాన్ని పలువురు జర్నలిస్టులు కలిసే ప్రయత్నమూ విఫలమైంది. అదే సమయంలో.. ట్రంప్ తన అనుకూల రిపోర్టర్లతో పుతిన్‌పై ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసే ప్రయత్నం చేశారని, దాని నుంచి పుతిన్ భలేగా తప్పించుకున్నారనే వాదన నెట్టింట నడుస్తోంది. .. అలస్కాలో ట్రంప్ దౌత్యం విఫలమేనని కొన్ని అమెరికన్ మీడియా చానెల్స్ ప్రముఖంగా చర్చిస్తున్నాయి. కానీ, ట్రంప్ మాత్రం ఎంతో కొంత పురోగతి సాధించాం అని చెబుతుండడం గమనార్హం. "పుతిన్ చాలా టఫ్, స్ట్రాంగ్ ఫెల్లో. ఇక దారికి రావాల్సింది జెలెన్‌స్కీనే' అన్నట్లు ఫ్యాక్స్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఇంకోవైపు.. అలస్కాలో ట్రంప్‌పుతిన్ భేటీలో రష్యా అనుకూల ఏకపక్ష డీల్ కుదరనందుకు సంతోషమంటూ ఉక్రెయిన్ ఎద్దేవా ప్రకటన విడుదల చేసింది.

## అమెరికా–భారత్ కలిసి ముందుకు సాగుతాయి

టారిఫ్‌ల ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి వ్యాఖ్య

భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మార్కో రుబియో

వాషింగ్టన్: అమెరికా-భారత్‌లు ఉమ్మడి దృక్పథంతో ఐక్యంగా ఉన్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తెలిపారు. ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించుకుంటూ మెరుగైన భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై భారీగా టారిఫ్‌లను విధించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న భారత ప్రజలకు అమెరికా తరఫున, వ్యక్తిగతంగా మార్కో రుబియో శుక్రవారం శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతియుత, సౌభాగ్యవంత,



భద్రత కలిగిన ఇండో-పసిఫిక్ లక్ష్యానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 'వార్ 2' కంటే 'కూలీ'కి ఎక్కువ..



స్వాతంత్ర్య దినోత్సవ వీకెండ్ సందర్భంగా రజినీకాంత్ 'కూలీ', ఎన్టీఆర్ 'వార్ 2' సినిమాలు థియేటర్లలోకి వచ్చాయి. అయితే రెండు కూడా పూర్తిస్థాయిలో హిట్ అనిపించుకోలేకపోయాయి. కొందరికి ఈ మూవీస్ నచ్చితే.. మరికొందరు మాత్రం ఓకే ఓకే ఉన్నాయని అంటున్నారు. ఏదైతేనేం లాంగ్ వీకెండ్ కలిసిరావడంతో ప్రేక్షకులు.. థియేటర్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ కూడా బాగానే కనిపిస్తుంది. ఇంతకీ రెండు రోజుల్లో ఈ చిత్రాలకు ఎంతెంత వచ్చాయి? ఎవరు ముందున్నారు? 'కూలీ' గురించి ముందుగా మాట్లాడుకుంటే.. తొలిరోజు రూ.151 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు స్వయంగా నిర్మాతలే ప్రకటించారు. తమిళంలో తొలిరోజు అత్యధిక కలెక్షన్ వచ్చిన సినిమాగా రికార్డ్ కూడా సృష్టించినట్లు చెప్పుకొచ్చారు. అయితే మొదటిరోజుతో పోలిస్తే రెండోరోజు నంబర్లు కాస్త డౌన్ అయినట్లు తెలుస్తోంది. ఓవరాల్‌గా రూ.86 కోట్ల గ్రాస్ వచ్చినట్లు ట్రేడ్ సమాచారం. అంటే రెండు రోజుల్లో కలిపి దగ్గరదగ్గర రూ.240 కోట్ల వసూళ్లు వచ్చినట్లు టాక్.

'కూలీ' రెండో రోజ వసూళ్లలో తమిళం నుంచి రూ.34 కోట్లు రాగా, తెలుగుహిందీల నుంచి వరసగా రూ.13.5 కోట్లు, రూ.7.5 కోట్లు వచ్చినట్లు సమాచారం. లాంగ్ రన్‌లోనూ తమిళంతో పాటు తెలుగు నుంచి ఎక్కువగా కలెక్షన్స్ వస్తాయని దీనిబట్టి అంచనా వేయొచ్చు. రజినీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, శ్రుతి హాసన్, సౌబిన్ షాహిర్.. ఇలా స్టార్స్ ఉండటం ఈ మూవీకి ఓ రకంగా బాక్సాఫీస్ దగ్గర ప్లస్ అవుతోంది. మరోవైపు 'వార్ 2' విషయానికొస్తే.. నిర్మాతలు అధికారికంగా వసూళ్ల లెక్కలు ప్రకటించలేదు. కానీ ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం రెండు రోజుల్లో కలిసి రూ.115 కోట్ల నెట్ కలెక్షన్ వచ్చినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా రెండోరోజు రూ.56.5 కోట్ల నెట్ వచ్చినట్లు వినిపిస్తోంది. మొదటి రోజుతో పోలిస్తే రెండోరోజే కాస్త పెరుగుదల కనిపించింది. ఓవరాల్‌గా హిందీలో రూ.75 కోట్ల నెట్ రాగా, తెలుగు నుంచి రూ.40 కోట్ల నెట్ వసూళ్లు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతానికైతే 'కూలీ'నే ముందంజలో ఉన్నట్లు కనిపిస్తుంది. మరి వీకెండ్ అయ్యేసరికి అధికారిక నంబర్లు ప్రకటిస్తారేమో చూడాలి?

# నెలసరిలో రాజకీయ పర్యటనలు..



సినిమాలలో కంటే రాజకీయాల్లోనే ఎక్కువ కష్టాలు అంటోంది నటి, ఎంపీ కంగనా రనౌత్. రాజకీయాల్లో ఉన్నప్పుడు నెలసరి సమయంలో కూడా కష్టపడాల్సి వస్తోందని చెబుతోంది. సామాన్య మహిళలే కాదు ఎంపీలు కూడా నెలసరి సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ బాధను వర్ణించడం కూడా అసాధ్యం అని చెబుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కంగనా.. సినిమా, రాజకీయ రంగాలను పోలుస్తూ.. మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించింది. 'సినిమాలు చేసినప్పుడు నెలసరి సమయంలో అంత ఇబ్బంది పడేదాన్ని కాదు. షూటింగ్ సమయంలో హీరోయిన్స్‌కి సపరేట్ కారవాన్‌లు ఉంటాయి. మా కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. పిరియడ్ సమయంలో మరింత జాగ్రత్తగా చూసుకుంటారు. వాష్‌రూమ్‌లకు వెళ్లేందుకు సదుపాయం ఉంటుంది. విశ్రాంతి తీసుకోవచ్చు. టీమ్‌తో మాట్లాడి మనకు కావల్సినవన్నీ తెప్పించుకోవచ్చు. కానీ రాజకీయాల్లో అలా ఉండదు. షెడ్యూల్ ముందే ఫిక్స్ అవుతుంది. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజులకు 12 గంటల వరకు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్ వెళ్లడానికి కూడా వీలుపడదు. నాకే కాదు మహిళా ఎంపీలందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. అందరికి ఇది చిన్న సమస్యగా అనిపించొచ్చు కానీ.. ఇది చాలా పెద్ద ఇబ్బంది. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం' అని కంగనా చెప్పుకొచ్చింది. హిమాచల్ ప్రదేశ్‌కి చెందిన రాజ్‌పుత్ కుటుంబంలో కంగనా.. 2006లో చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగు తెరపై మెరిసింది. హీరోయిన్‌గానే కాకుండా దర్శకురాలిగా, నిర్మాతగానూ రాణించింది. 2024లో జరిగిన లోకసభ ఎన్నికల్లో మండి నియోజకవర్గం(హిమాచల్ ప్రదేశ్) నుంచి కంగనా ఎంపీగా ఎన్నికయ్యారు.





# ఆపేసిన సెక్యూరిటీ.. అవాక్కయిన శ్రుతి హాసన్

సెలబ్రిటీలకు అప్పుడప్పుడు వింత అనుభవాలు ఎదురవుతుంటాయి. వెంటనే అవి కాస్త వైరల్ అవుతుంటాయి. తాజాగా హీరోయిన్ శ్రుతి హాసన్‌కి కూడా అలాంటి పరిస్థితే ఎదురైంది. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇంతకీ ఏమైంది? శ్రుతి హాసన్ ఎందుకు బతిమాలాడుకోవాల్సి వచ్చింది. తమిళ బ్యూటీ అయిన శ్రుతి హాసన్.. రీసెంట్ టైంలో ఆడపాదడపా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటోంది. ఇప్పుడు 'కూలీ'తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈమె పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే రిలీజ్ నాడే మూవీ చూద్దామని చెన్నైలో ఓ థియేటర్‌కి వెళ్లగా అక్కడి సెక్యూరిటీ గార్డ్ ఈమె ఉన్న కారుని ఆపేశాడు. దీంతో శ్రుతి హాసన్ అవాక్కయింది. దీంతో సదరు సెక్యూరిటీ గార్డ్‌తో.. 'నేను సినిమాలో ఉన్నాను. దయచేసి నన్ను లోపలికి అనుమతించండి అన్నా. నేనే హీరోయిన్ సార్' అని శ్రుతి హాసన్ బతిమలాడుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోని తమిళ ర్యాపర్ యుంగ్ రాజా తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. ఈ వీడియోని చూసి నెటిజన్లు సరదాగా నవ్వుకుంటున్నారు.

'కూలీ' విషయానికొస్తే.. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చింది. కానీ తొలిఆటకే మిశ్రమ స్పందన వచ్చింది. కానీ కలెక్షన్స్ మాత్రం తొలిరోజు ఏకంగా రూ.151 కోట్ల గ్రాస్ వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. రెండో రోజు మాత్రం ఎంతొచ్చింది ఏంటనేది చెప్పలేదు. రూ.85 కోట్ల మేర వచ్చినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. అంటే ఇప్పటివరకు రూ.240 కోట్ల మేర వసూళ్లు వచ్చినట్లు తెలుస్తోంది.

# అన్ని వేళ్లు నావైపే.. తప్పంతా నాదేనట!

## : మలైకా అరోరా

బాలీవుడ్ నటి మలైకా అరోరా ప్రేమలో ఓడిపోతూనే ఉంది. మలైకా.. 1998లో నటుడు అర్బాజ్ ఖాన్‌ను పెళ్లాడింది. వీరికి 2002లో కుమారుడు అర్హాన్ ఖాన్ జన్మించాడు. మొదట్లో బాగానే ఉన్న దంపతులు తర్వాత దూరంగా ఉండటం మొదలుపెట్టారు. 2017లో విడాకులు తీసుకున్నారు. అయితే పిల్లాడి బాధ్యతను మాత్రం ఇద్దరూ తీసుకున్నారు. అనంతరం మలైకా.. నటుడు అర్జున్ కపూర్‌తో ప్రేమలో పడింది.

**దంపతులుగా విడిపోయినా..**

ఏళ్ల తరబడి రిలేషన్‌లో ఉన్న వీరు పెళ్లి చేసుకోవడమే ఆలస్యం అని అంతా అనుకున్నారు. అంతలోనే ఈ ప్రేమప్రయాణానికి ఫుల్‌స్టాప్ చెప్తూ బ్రేకప్ చెప్పుకున్నారు. తాజాగా మలైకా కో పేరెంటింగ్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. మేమిద్దరం భార్యాభర్తలుగా విడిపోయినా పిల్లాడి కోసం తల్లిదండ్రులుగా నిలబడ్డాం. ఇప్పుడు వాడికి 22 ఏళ్లు. తల్లి దగ్గర ఏం మాట్లాడాలి? తండ్రి దగ్గర ఎలా ఉండాలి? అనేది బాగా తెలుసు.

**కోరుకున్నవన్నీ జరగవు**

కాబట్టి ఇప్పుడు పరిస్థితులు అంత జటిలంగా లేవు. ఎవరి హద్దుల్లో వాళ్లం ఉన్నాం. విడాకుల వల్ల నా కొడుకు ఎఫెక్ట్ అవకూడదనుకున్నాను. అందుకే ఇద్దరం బాధ్యతలు తీసుకున్నాం. కానీ విడాకులు ప్రకటించగానే చాలామంది ఇలా చేస్తావా? ఇలా ఉండకూడదు అంటూ నాకు నీతులు చెప్పారు. నేనేమంటానంటే కొన్నిసార్లు బంధాలనేవి జటిలంగా ఉంటాయి. నా వివాహబంధం కొనసాగాలనే కోరుకున్నాను. కానీ, అది జరగలేదు. దానికి నేనేం చేయగలను?

**అమ్మ కష్టాలు**

అలా అని నేను ప్రేమపై విశ్వాసాన్ని కోల్పోయానని కాదు. ఏదో ఘోర తప్పిదం చేశాననీ కాదు. అందరూ తప్పంతా నాదే అన్నట్లు నావైపే వేలు చూపించారు. సెల్ఫిష్‌గా ఆలోచించానన్నారు. మీకలా అనిపించుండొచ్చు. కానీ, నేను ఆనందంగా ఉండాలనుకున్నాను. అందుకే ఆ బంధం నుంచి బయటకు వచ్చేశాను. ఇప్పుడు సంతోషంగా ఉన్నాను. ఇకపోతే నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. అమ్మ రోజంతా పని చేస్తూ బిజీగా ఉండేది. మాకోసం అహర్నిశలు శ్రమించింది. తన దగ్గరున్న వస్తువులమ్మేసి మరీ స్కూల్ ఫీజు కట్టేది.

**డబ్బు విలువ బాగా తెలుసు**

అప్పుడు చెల్లిని నేనే చూసుకునేదాన్ని. కుటుంబం కోసం 17 ఏళ్లకే పని చేయడం మొదలు పెట్టాను. డబ్బు సంపాదించడమే నా లక్ష్యం. ఫ్రెండ్స్‌తో పార్టీలంటూ బయటకు వెళ్లేదాన్ని కాదు. ఇప్పటికీ డబ్బు విషయంలో నేనలాగే ఉంటాను. ప్రతి ఖర్చు పుస్తకంలో రాసుకుంటాను. మరీ ఖరీదైనవాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడను అని చెప్పుకొచ్చింది. కాగా 'చయ్య చయ్య' పాటతో ఫేమస్ అయిన మలైకా.. రాత్రైనా నాకు ఓకే (అతిథి), కెవ్వు కేక (గబ్బర్ సింగ్) పాటలతో టాలీవుడ్‌కు దగ్గరైంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com